అంగరంగ వైభవంగా నాగపురమ్మ జాతర

విశాలాంధ్ర-సంబేపల్లె: మండలంలోని గున్నికుంట్ల గ్రామం దండు వాండ్ల పల్లె సమీపంలో నాగపురమ్మ జాతర సోమవారం రాత్రి గ్రామస్తులు అంగ రంగ వైభవంగా చేపట్టారు. జాతర సందర్భంగా అమ్మవారి ఆలయం విద్యుత్ ద్వీపాలంకరణలతో ముస్తాబు చేశారు. పూజారులు అమ్మవారికి అభిషేకాలు పుట్ట బంగారు తెచ్చుట పొంగుబాలు పెట్టడం, గావు పట్టడం, వంటి కార్యక్రమాలు చేపట్టారు. కోరిన కోర్కెలు అమ్మవారు తీర్చడంతో రాయచోటి పట్టణానికి చెందిన మురళి సైనిక్ కోచింగ్ సెంటర్ వారి ఆధ్వర్యంలో అమ్మవారికి విద్యుత్ ద్వీపాలంకరణలతో చాందిని బండ్లను కట్టారు. ప్రతి ఏడాది అమ్మవారి జాతర గ్రామస్తులు సమిష్టిగా జరుపు కోవడంవిశేషం జాతర సందర్భంగా గ్రామస్తులతో పాటు రాయచోటి పట్టణానికి చెందిన ప్రజలు అమ్మవారి జాతరలు విశేషంగా పాల్గొన్నారు. భక్తుల సౌకర్యార్థం ఆలయం వద్ద సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అనంతరం మంగళవారం అమ్మవారికి బోనాలను సమర్పించి ప్రజలు మొక్కలను తీర్చుకోమన్నారు.

విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

మంగళవారం, 3 జూన్ 2025 | 8 పేజీలు

విభిన్న ప్రతిభావంతులు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-రాయచోటి: రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందిస్తున్న జీవనోపాధి సాధనాలను సద్వినియోగం చేసుకొని తమ జీవితాన్ని మెరుగుపరుచుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లా విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆవరణలో 6 మంది విభిన్న ప్రతిభావంతులకు రూ.4.29 లక్షల విలువైన జీవనోపాధి సహాయక ఉపకరణాలను లబ్ధిదారులకు కలెక్టర్ పంపిణీ చేశారు. ఇందులో ముగ్గురు లబ్ధిదారులకు ఒక్కొక్కటి రూ 90వేలు విలువ చేసే 3 ఎలక్ట్రికల్ రెట్రో ఫిట్టెడ్ మూడు చక్రాల స్కూటర్లు, ఇద్దరు లబ్ధిదారులకు ఒక్కొక్కటి రూ.42వేలు విలువగల 2 బ్యాటరీ ఆధారిత ట్రై సైకిళ్లు, ఒక్క లబ్ధిదారుకు రూ.75 వేలు విలువ చేసే హైటెక్ హైడ్రాలిక్ కృత్రిమ కాలు తదితర ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల ద్వారా అర్హులైన లబ్ధిదారులకు వసతులు అందించబడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేసి ఆదర్శ్ రాజేంద్రన్, విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు ఆర్ వి కృష్ణ కిషోర్, వారి సిబ్బంది, జిల్లా అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

న్యాయపరమైన సమస్యలు సత్వర పరిష్కారం

విశాలాంధ్ర-రాయచోటి:

అన్నమయ్య జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం అర్జీదారుల న్యాయపరమైన సమస్యలు సత్వరం పరిష్కరించాలని పోలీస్ అధికారులు ఆదేశించారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, తల్లిదండ్రులకు వేధింపులు, భర్త/అత్తారింటి వేధింపులు, భూ-ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్ లైన్ మోసం, ప్రేమపేరుతో మోసం,ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకోగా, వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని, బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకుని, తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపించాలని, ఎస్పీ పోలీసు అధికారులను ఆదేశించారు. రాయచోటి టౌన్ నుండి వికలాంగురాలు కాత్యాయని తన సమస్య చెప్పుకునేందుకు ఎస్పీ కార్యాలయానికి వచ్చారు. విషయం తెలుసుకున్న ఎస్పీ ఆమె వద్దకే వెళ్లి సమస్య విని పిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి ఆమె సమస్యను పరిష్కరించాలని రాయచోటి అర్బన్ ఇన్స్పెక్టర్‌కు ఆదేశించారు. వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.

పసుపుమయంతో నిండిన పీలేరు

- పీలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా పురం రామ్మూర్తి ప్రమాణస్వీకారం

విశాలాంధ్ర-పీలేరు:

పీలేరు పట్టణమంత పసుపు మయంతో నిండింది. కోలాటలు, బళ్లారి డ్రములతో, బాణా సంచాలతో పీలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవం అట్టహాసంగా జరిగింది. సోమవారం స్థానిక వ్యవసాయం మార్కెట్ కమిటీ ఆవరణంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా ఏడిఎం టి. త్యాగరాజ్ మొదట మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పురం రామమూర్తి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఆ తరువాత మిగిలిన పాలకమండలి సభ్యులైన పి.సురేంద్ర రెడ్డి, ఎన్. సుబ్బయ్య, ఎం.కృష్ణమూర్తి, పి. రహంతుల్లా, ఎస్. శివమ్మ, ఓ. రమాదేవి, ఎం. సాధన, ఎన్. అమర్నాథ్ రెడ్డి, కె. రవి, జి. కిషోర్ నాయుడు, ఎం. రజనిశ్రీ, ఏ. వనిత, టి. లక్ష్మీకాంతమ్మ, జి. అనురాధ, బి. నారాయణమూర్తి చేత కూడా సామూహిక ప్రమాణం చేయించారు. ప్యానెల్ లో పీలేరు వ్యవసాయ శాఖ

ఏడిఏ వైవి రమణరావు, గోరంట్లపల్లి సర్పంచ్ కృష్ణయ్య కూడా ఉన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి టి. కుమార్, కార్యాలయ సిబ్బందితో పాటు టిడిపి నాయకులు మల్లారపు రవి ప్రకాష్ నాయుడు, కోటపల్లి బాబు రెడ్డి, మాజీ జెడ్పిటిసి డాక్టర్ మల్లెల రెడ్డి బాష, మండల పార్టీ కన్వీనర్ వారణాసి శ్రీకాంత్ రెడ్డి, మాజీ కన్వీనర్ అమర్నాథ్ రెడ్డి, కోటపల్లి శ్రీనాథ్ రెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు రెడ్డప్ప రెడ్డి, బీసీ నాయకులు పోలిశెట్టి సురేంద్ర, పసుపులేటి లక్ష్మీకర, టిడిపి, జనసేన, బిజెపి ఇతర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

పోట్లదుర్తిలో ఉద్రిక్తత

భారీగా మొహరించిన పోలీసులు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని పోట్లదుర్తి గ్రామంలో శ్రీ పెద్దమ్మతల్లి ఆలయ ప్రహారీ నిర్మాణానికి సంబంధించి సోమవారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో పోలీసులు అక్కడికి చేరుకొని పరిస్థితిని అదుపులో ఉంచారు. ఆలయానికి సంబంధించి కొంత స్థలం ఆక్రమణలకు గురైందని పలువురు గ్రామస్తులు వాదిస్తున్నారు.ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. పోట్లదుర్తికి చెందిన అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్‌నాయుడు తన కోటా నిధులతో ఆలయ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అయితే దేవాలయానికి సంబంధించి 3.9 ఎకరాల స్థలం మొత్తానికి ప్రహారీ నిర్మించాలని పలువురు గ్రామస్తులు వాదిస్తున్నారు. కొంత మేర ప్రహారీ నిర్మాణం జరిగితే మిగతా స్థలం కబ్జాకు గురయ్యే అవకాశం ఉంటుందని వారు అంటున్నారు. ఈ వ్యవహారం దేవాదాయ శాఖ అధికారులతో పాటు న్యాయస్థానం దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు పలువురు చెబుతున్నారు. ఆలయానికి సంబంధించిన భూమి హద్దులు ఏర్పాటు చేసి ప్రహారీ నిర్మించాలని గ్రామస్తులు సూచిస్తున్నారు.ఈ నేపథ్యంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీగా మొహరించారు.

పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి: సిపిఐ

విశాలాంధ్ర - మైదుకూరు : పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి.భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) మైదుకూరు మండల సమితి. సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా సిపిఐ నాయకులు పేదలకు పట్టణ ప్రాంతాలలో 2 సెంట్లు ఇంటి స్థలం, గ్రామీణ ప్రాంతాలలో 3 సెంట్లు ఇంటి స్థలం, భూమిలేని పేద వ్యవసాయదారులకు 1 హెక్టారు ప్రభుత్వ భూమిని ఇవ్వాలని, ఎన్నికల హామీగా అమలు చేస్తామన్న సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలని మైదుకూరు మండల తాహసిల్దార్ రాజా సింహ నరేంద్ర కి సిపిఐ మరియు అనుబంధ ప్రజా సంఘాల నాయకులు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) మైదుకూరు నియోజకవర్గ కార్యదర్శి పి. శ్రీరాములు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం(ఏఐకేఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి పోతిరెడ్డి భాస్కర్, ఏఐటీయూసీ మైదుకూరు నియోజకవర్గ కార్యదర్శి ఆకుల వెంకట శివరాం, సిపిఐ మైదుకూరు మండల నాయకులు ఎస్. షావలి, బి. పీరయ్య, ఏఐఎస్ఎఫ్ నాయకులు పి. చేతన్, ప్రజా సంఘాల నాయకులు కె. రమణయ్య, విజయరావు, కె. రవి, చంద్ర, వి. రవి, పేదలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి:సిపిఐ

విశాలాంధ్ర - జమ్మలమడుగు : కూటమి ప్రభుత్వం సొంతింటి కల నెరవేరుస్తామని చెప్పి సంవత్సరం గడుస్తున్న ప్రభుత్వం ఏమాత్రం స్పందించకపోవడం దురదృష్టకరమని సిపిఐ నియోజక వర్గ సహాయ కార్యదర్శి ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక ఆర్డిఓ కార్యాలయంలోని డిప్యూటీ తాహసిల్దార్ రూపేష్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రాంప్రసాద్, సంతోష్,దినేష్,చంద్ర,హరి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం పట్టణ నూతన కమిటీని ప్రకటించడం జరిగింది అని ఆయన తెలిపారు. సిపిఐ పట్టణ కార్యదర్శిగా రాంప్రసాద్, సహాయ కార్యదర్శిగా సిరివెళ్ల లక్ష్మీనారాయణ, కోశాధికారిగా సంతోష్ మొరగుడి, కమిటీ సభ్యులుగా దండు రవి,మిడుతూరు ప్రసాద్,హరి, సుమన్ మరో ఆరు మంది ఎన్నుకున్నారు.

సేంద్రీయ వ్యవసాయంపై రైతులుమొగ్గు చూపాలి

విశాలాంధ్ర- రామసముద్రం: సేంద్రియ వ్యవసాయంపై రైతులు ఎక్కువ మొగ్గు చూపాలని మండల వ్యవసాయ అధికారి మోహన్ తెలిపారు సోమవారం కలికిరి కృషి విజ్ఞాన్ కేంద్రం ద్వారా మండలంలోని మూగవాడి గ్రామంలో ఉద్యానవన వ్యవసాయ పంటలపై రైతులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సాధ్యమైనంత వరకు క్రిమిసంహారక మందులు వాడకం తగ్గించాలని సూచించారు భూ సార పరీక్షలు నిర్వహించి ఎరువులు వాడాలని తెలిపారు అధికారులు రెడ్డి అనిల్ శివారెడ్డి పాల్గొన్నారు

సూపర్ సిక్స్ పథకాల అమలుకై తహసీల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ ఆందోళన

విశాలాంధ్ర-కడప రూరల్ : అర్హులైన పేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలము, ఇంటి నిర్మాణానికి 5 లక్షలు ,టిడ్కో ఇళ్ళు పంపిణీ , సూపర్ సిక్స్ పథకాల అమలు సత్వరమే చేపట్టకపోతే చలో అసెంబ్లీ, చలో సెక్రటేరియట్ కార్యక్రమాలకు సమాయత్తమవుతామని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం సిపిఐ చేపట్టిన తాహసిల్దార్ కార్యాలయాల వద్ద ఆందోళనలో భాగంగా కడప తాహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా గాలి చంద్ర మాట్లాడుతూ పాలక ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇండ్లు ఇస్తాం, ఇంటి స్థలం ఇస్తాం, రేషన్ కార్డుతో పాటు మౌలిక సదుపాయాలైన రోడ్లు, కాలువలు, వీధిలైట్లు, 24 గంటలు త్రాగునీరు అందిస్తామని ఊకదంపుడు ఉపన్యాసాలతో ఓట్లు దండుకొని అధికారంలోకి రాగానే ఎన్నికల వాగ్దానాలకు తిలోదకాలిచ్చి ప్రజలు ప్రజా సమస్యలను పూర్తిగా పక్కకు నెడుతున్నారని వారు ఆరోపించారు. భూమి లేని నిరుపేదలకు రెండు ఎకరాల సాగు భూమి ఇవ్వాలన్నారు. అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు సాగు భూమి పంచాలని సిపిఐ చేపట్టిన దశల వారి పోరాటంలో భాగంగా ఇదివరకే వార్డు సచివాలయం, మండల తాహసిల్దారు, ఆర్డిఓ కార్యాలయాల వద్ద, కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాలు చేసినా ప్రభుత్వం వైపు నుంచి నిర్దిష్ట కార్యాచరణ ప్రకటించకపోవడంతో మలిదశ పోరాటానికి శ్రీకారం చుట్టినట్లు వారు తెలిపారు. ఫినిషింగ్ పనులను పరిపూర్తి చేసి టిడ్కో ఇళ్ళను లబ్ధిదారులందరికీ వెంటనే ఇవ్వాలన్నారు.ఎన్నికల ముందు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు ఉచిత బస్సు, తల్లి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్, ఇండ్లు, ఇంటి స్థలం, నిరుద్యోగ భృతి అమలుపై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు.ధర్నా అనంతరం తహసిల్దార్ నారాయణరెడ్డి కి వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి ఎన్ వెంకట శివ. నగర సహాయ కార్యదర్శిలు బాదుల్లా, మద్దిలేటి , నగర కార్యవర్గ సభ్యులు సావంత్, సుధాకర్, మనోహర్ రెడ్డి బ్రహ్మం, శంకర్ నాయక్, భాగ్యలక్ష్మి, లింగన్న,మునెయ్య, అంకుశం, నరసింహులు, నారాయణ, ఏసురత్నం, చంద్రశేఖర్ రెడ్డి, సుబ్బరాయుడు,నరసమ్మ, కృష్ణ,రసూల్, రామ్మోహన్ రెడ్డి, నాగిరెడ్డి ,వకీరప్ప, ఓబులయ్య తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డులను ఆదర్శవంతంగా అభివృద్ధి చేస్తాం:నల్లారి

విశాలాంధ్ర -పీలేరు: పీలేరు మార్కెట్ కమిటీ ల పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం అట్టహాసంగా పండుగ వాతావరణంలా జరిగింది. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సమక్షంలో పీలేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గా పీలేరుకు చెందిన టిడిపి బీసీ నాయకులు పురం రామ్మూర్తి ప్రమాణ స్వీకారం చేశారు. అదేవిధంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులుగా కేవీ పల్లి మండలానికి చెందిన టిడిపి నాయకులు పోతిరెడ్డి సురేందర్ రెడ్డి ఎన్నిక కావడంతో కె.వి పల్లి ప్రజా ప్రతినిధులు, పీలేరు చెందిన టిడిపి జనసేన పార్టీ కూటమి నాయకులకు డైరెక్టర్గా పదవులు వరించాయి దీంతో చైర్మన్గా ఎంపికైన పురం రామమూర్తి ఆధ్వర్యంలో కడప రోడ్డులోని ఎల్లమంద క్రాస్ నుండి పీలేరు కేవీ పల్లి కూటమి నాయకులు కార్యకర్తలు నల్లారి అభిమానులు భాజా భజంత్రీలు, మేళ తాళాలు,, నాలుగు రోడ్ల కూడలిలో నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కి గజ పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ర్యాలీగా మార్కెట్ యార్డ్ చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నచందంగా మార్కెట్ యార్డ్ లు అభివృద్ధికి నోచుకోలేదని రైతులకు ఆదుకోవడంలో వైసిపి ప్రభుత్వం విఫల మైందన్నారు. చైర్మన్ లు గా ఎన్నికైన పురం రామ్మూర్తి మాట్లాడుతూ ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ప్రజలకు సేవకుడిగా పని చేస్తూ, నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు ఎంతగానో కృషి చేస్తున్నాంన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సమక్షంలో జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏ డి ఎం త్యాగరాజు కమిటీ చైర్మన్ తో పాటు వైస్ చైర్మన్, డైరెక్టర్ లతో ప్రమాణ స్వీకారం చేయించారు మార్కెట్ కమిటీ చైర్మన్ గా పురం రామ్మూర్తి వైస్ చైర్మన్ పి. సురేంద్ర రెడ్డి, డైరెక్టర్లు గా 1)ఎన్, సుబ్బయ్య, 2) జి. కిషోర్ నాయుడు, 3) పి. రహంతుల్లా, 4)ఎస్.శివమ్మ, 5) ఓ. రమాదేవి, 6)ఎమ్. సాధన, 7)ఎమ్. రజిని 8) ఎన్. అమర్నాథ రెడ్డి, 9) కె. రవి,10) ఎం. కృష్ణ మూర్తి,11) ఏ. వనిత, 12) టి. లక్ష్మీకాంతమ్మ,13) జి. అనురాధ, తదితరులను ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి కోటపల్లి బాబు రెడ్డి, నాయకులు రెడ్డప్ప రెడ్డి, మల్లెల రెడ్డి భాష, శ్రీనాథ రెడ్డి, నారే సతీష్ రెడ్డి, లడ్డు జాఫర్, చాన్ భాష, సౌఖత్, అమర్నాథ్ రెడ్డి, కంచి సూరి, పోలిశెట్టి సురేంద్ర, లక్ష్మీకర, చెన్నారెడ్డి కాలనీ హరి, జయచంద్ర రెడ్డి, మోడల్ కాలనీ రమణారెడ్డి, మేస్త్రి రాజ, రామకృష్ణ,ఖాదర్, రమేష్, సురేష్, ఆర్ఎస్ మహి, రెడ్డి రాజు, వినిల్, మల్లీ, బాబ్రీ, ఎన్టీఆర్ నఫీస్, మహిళలు పురం రెడ్డమ్మ, సాధన, చంద్రమ్మ, చందన, మండలం నుండి టిడిపి నాయకులు సుధాకర్ నాయుడు, సురేష్, రవి చంద్రారెడ్డి కూటమి పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అనుబంధ సంఘాలు, నల్లారి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

గోళ్ళ కిషోర్ కుమార్ నాయుడుకి
ఘన సన్మానం

విశాలాంధ్ర- పీలేరు: మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా ప్రమాణా స్వీకారం చేసిన గోళ్ళ కిషోర్ కుమార్ నాయుడుకీ టీడీపీ బీసీ సాధికార సమితి పాల ఏకరి రాష్ట్ర కన్వీనర్ గురిగింజకుంట శివ ప్రసాద్ నాయుడు,మిత్రులు గుట్ట బాబు, రమేష్ అల్తాఫ్, సురేష్ రెడ్డిలు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.రైతుల సమస్యలు, వ్యవసాయ మార్కెట్ అభిరుద్దిపై తమ నాయకులు పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, మార్కెట్ యార్డు చేర్మెన్ పురం రామ్మూర్తి దృష్టికి తీసుకెళ్లి పరిస్కారం చేస్తామని పేర్కొన్నారు.

YERRAGUNTLA MUNICIPALITY

(Short Tender notice)

'e' Procurement Tender Notice No. 01/2025-26/E1 to 21/2025-26/E1, 25/2025-26/E1 to 27/2025-26/E1 & 31/2024-25/E1(2nd Call)

Dt:02.06.2025

BPS 2019 & LRS 2020 and Municipal General Fund 2025-26.

Est.Cost (13 no.of works): 39.89Lakhs
Bid Document Downloading Start Time: 03.06.2025@ 11.30 AM.
Bid document downloading end date: 06.06.2025 @ 4.00 PM.
Last date/Time of receipt of Tender: 06.06.2025 @ 5.00 PM.
Est.Cost (12 no. of works): 150.19Lakhs
Bid document Downloading Start Time: 03.06.2025@ 11.30 AM.
Bid document downloading end date: 11.06.2025 @ 4.00 PM.
Last date/Time of receipt of Tender: 11.06.2025 @ 5.00 PM.

Contact: Commissioner, Yerraguntla Municipality - 9000103129.

Further details can be seen @ 'e' Procurement market place @ https://tender.apeprocurement.gov.in

Assistant Engineer, Contact No.8297232999/9100803060.

Deputy Executive Engineer, Contact No.8008643223.

Commissioner,
Yerraguntla Municipality.

పేదలందరికీ ఇంటి నివేశ స్థలాలు ఇవ్వాలి:సిపిఐ

విశాలాంధ్ర-మదనపల్లె: భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు,అర్హులైన పేదలందరికీ పట్టణాల్లో రెండు సెంట్లు,గ్రామాల్లో మూడు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సాయం అందించాలని, సూపర్ సిక్స్ హామీలు అమలుపరచాలనే డిమాండ్ల మీద,రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఆందోళనా కార్యక్రమాల్లో భాగంగా, సిపిఐ బి కొత్తకోట మండల సమితి ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 11 గంటలకు మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట "ధర్నా" కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.సిపిఐ తంబళ్లపల్లె నియోజకవర్గపు కార్యదర్శి ఎస్. మనోహర్ రెడ్డి,ఏఐటియుసి మండల కార్యదర్శి జి.రఘునాథ్ లు మాట్లాడుతూబీమేము అధికారంలోకి వస్తే పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు,పట్టణాల్లో రెండు సెంట్లు ఇంటి స్థలం అనువైన చోట ఇస్తామని, ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షల రూపాయలు ఇస్తామని తెలుగుదేశం పార్టీ అధినేత,ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా. చంద్రబాబునాయుడు గారు ఎన్నికల ముందు హామీ ఇచ్చారని అన్నారు. అధికారంలోకి వచ్చి దాదాపు ఏడాది పూర్తి అవుతున్నా కూడా ఇంతవరకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని విమర్శించారు.మొదటి దశ ఉద్యమంలో భాగంగా సిపిఐ రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున పేదలను సమీకరించి సచివాలయాలు, మండల కార్యాలయాలు,జిల్లా కలెక్టరేట్ల లో పెద్ద ఎత్తున ఇంటి స్థలాల కొరకు అర్జీలు సమర్పించామని, అయితే రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం కూడా పేదల పట్ల శ్రద్ధ చూపక కాలయాపన చేస్తున్నందుకు నిరసనగా మలిదశ ఉద్యమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు.ఇంటి నిర్మాణానికి ఇచ్చే ఆర్థిక సాయం ఐదు లక్షలకు పెంచాలని, ఇసుక,ఇటుక,సిమెంటు,స్టీలు ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. బి.కొత్తకోట సర్వే నెంబర్ 1868/2,3 నందు 2013 సంవత్సరంలో 42 మంది పేదలకు రెవిన్యూ అధికారులు ఇంటినివేశ స్థలాలు మంజూరు చేశారని,సదరు లబ్ధిదారులకు స్థలాలు చూపడంలో అధికారులు శ్రద్ధ చూపకపోవడంతో, సదరు భూమిని అధికార పార్టీకి చెందిన నాయకులు కాజేయాలని చూస్తున్నారని ఆవేదన చెందారు. ఇప్పటికైనా లేవని అధికారులు శ్రద్ధచూపి సదరు లబ్ధిదారులకు స్థలాలు చూపాలని,గత వైసీపీ ప్రభుత్వంలో బి.కొత్తకోట పట్టణంలో 1000 మందికి పైగా పట్టాలిచ్చి,స్థలాలు చూపించడం మరిచారని, వారందరికీ వెంటనే ఇంటి స్థలాలు చూపించాలని, గత సంవత్సరం నవంబర్ నెలలో బి కొత్తకోట మండల కార్యాలయం మరియు బీరంగి గ్రామ సచివాలయాలలో 600 లకు పైగా పేదలు ఇచ్చిన అర్జీలను తక్షణమే విచారించి ఆన్ లైన్ నందు నమోదు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం మండల తహసిల్దార్ మహమ్మద్ అజారుద్దీన్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ,ఏఐటీయూసీ నాయకులు జి.నారాయణస్వామి, పి.మంజునాథ్, కే.రామంజులు, పి.నారాయణస్వామి, జి.శంకర, జి.ఎం.భాషా, వెంకటరమణ, నాగరాజు,సోము, రమేష్, ప్రభావతి,నీలావతి, చంద్రావతి,సరస్వతి, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

వెన్నుపోటు దినం నిరసన ర్యాలీని జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జూన్ 4న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వెన్నుపోటు దినం నిరసన ర్యాలీని జయప్రదం చేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి ఎస్ బి అంజద్ భాష అన్నారు. సోమవారం కడప నగరంలోని మాజీ డిప్యూటీ సీఎం క్యాంప్ కార్యాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ప్రజలను మోసం చేశారని నిరసన ర్యాలీ చేపడుతున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీ కడపలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి ఆర్టీవో కార్యాలయం వరకు నిరసన ర్యాలీ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ శ్రీకాంత్, మాజీ టిటిడి బోర్డు మెంబర్ యానాదయ, కార్పొరేటర్లు మహమ్మద్ షఫీ, శ్రీరంజన రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బంగారు నాగయ్య యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి జయచంద్ర రెడ్డి, ఎస్.టి సెల్ జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్ నాయక్, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు గురు సాయి దత్త, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి జాఫుల్లా, ఆర్గనైజింగ్ సెక్రెటరీ తోటా కృష్ణ, జిల్లా కార్యదర్శి చాంద్ బాషా, అబ్బుల్లా, అక్బర్ అలీ, రహీమ్,మహిళా నాయకురాలు నారాయణమ్మ ఉన్నారు.

అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

మండల సీపీఐ సమితి డిమాండ్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండలంలోని అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, గృహాలు కేటాయించాలని మండల సీపీఐ సమితి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయం ఎదుట ధర్నా జరిగింది. ఈ సందర్భంగా మండల కార్యదర్శి శరత్‌కుమార్ మాట్లాడుతూ ఇంటి స్థలాలతో పాటు ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఇస్తామని ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం వాగ్దానం చేసిందని గుర్తుచేశారు. ఇంటి స్థలాలకు సంబంధించి పట్టణాల్లో 2 సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్ల చొప్పున అర్హులైన ప్రతి పేదవారికి మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే పేదలకు 2 ఎకరాల సాగుభూమిని మంజూరు చేయాలని కోరారు. పార్టీ రాష్ట్రవ్యాప్త ఆందోళనలో భాగంగా కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు నారాయణ, శ్రీను, నిరంజన్, పవన్‌కల్యాణ్, మౌలాలి, సుబాన్‌బాష తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండల ఇన్‌చార్జి తాహసీల్దార్ యామినికి వినతిపత్రం అందజేశారు.

జేఈఈలో ప్రతిభ కనబరిచిన మధురెడ్డి

విశాలాంధ్ర-చెన్నూరు : జేఈఈ మెయిన్స్ అడ్వాన్స్‌డులో ఆలిండియా 303 ర్యాంకును మధుమన్‌మోహిత్ రెడ్డి సాధించాడు. ఈ సందర్భంగా మధుమన్‌మోహిత్ రెడ్డి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. మండలంలోని కొక్కరాయపల్లె గ్రామానికి చెందిన తల్లిదండ్రులు వేణుగోపాల్‌రెడ్డి, ప్రశాంతిల కుమారుడు మధు మన్‌మోహిత్‌రెడ్డికి సోమవారం వెలువడిన జేఈఈ అడ్వాన్స్‌డు ఫలితాల్లో ఉత్తమ ర్యాంకు సాధించడం పట్ల గ్రామప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ కుమారుడు ఇంటర్‌లో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి 991 మార్కులు సాధించడం జరిగిందని తల్లిదండ్రులు తెలిపారు.

జనవిజ్ఞానవేదిక సభ్యత్వ ప్రచారానికి జిల్లా స్థాయిలో శ్రీకారం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సభ్యత్వ ప్రచార ప్రారంభ సమావేశము ద్వారక నగర్‌లోని జ.వి.వే. ఆఫీస్ నందు జిల్లా అధ్యక్షులు సమీర్ బాష అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, నగర జెవివి కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఈ నెల 2వ తేదీ నుండి జూలై 15వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించాలని తీర్మానం చేశారు. ఈ సందర్భంగా సభ్యత్వ ప్రచార గోడపత్రికలు విడుదల చేశారు. సభ్యత్వ పుస్తకాలు నాయకులకు, కార్యకర్తలకు పంపిణీ చేశారు. వీటి ద్వారా గ్రామస్థాయిలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని సూచించారు. జన విజ్ఞాన వేదిక ప్రజలలో శాస్త్ర దృక్పథాన్ని, తర్కబద్ధమైన ఆలోచనను ప్రోత్సహించే ప్రజా శాస్త్ర సంస్థ. మూఢనమ్మకాలు, అజ్ఞానాన్ని నిర్మూలించేందుకు బహుళ ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తుంది. ఈ ఉద్యమంలో ప్రతి విజ్ఞాన ప్రియుడి పాత్ర ఎంతో కీలకం. ఈ నేపథ్యంలో ప్రకటించిన తేదీల లోపల జిల్లా వ్యాప్తంగా వీలైనంత ఎక్కువమంది సభ్యులను నమోదు చేసి శాస్త్రీయ చైతన్యాన్ని మరింత విస్తృత పరచాలని జిల్లా నాయకత్వం పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సమీర్ బాష, బాలబయన్న, జెవివి సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు, నగర అధ్యక్షులు శివారం, సభ్యులు సునీత, నరసింహారెడ్డి, ప్రకాష్, దస్తగిరి రెడ్డి, గౌరీ శంకర్, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

సోలార్ సిస్టంను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక కొర్రపాడు రోడ్డులోని పురపాలక సంఘం హెచ్‌పీసీఎల్ పెట్రోల్ బంక్ ప్రాంగణంలో గ్రీన్ ఎనర్జీ అభివృద్ధి లక్ష్యంగా నూతనంగా ఏర్పాటుచేసిన 10కిలోవాట్ల సామర్థ్యం గల సోలార్ వ్యవస్థను ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, మున్సిపల్ కమీషనర్ వి.మల్లికార్జునలు ప్రారంభించారు. ఈ నూతన సోలార్ సిస్టం ద్వారా పురపాలక సంఘానికి విద్యుత్ వ్యయం తగ్గించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతుంది. ప్రాజెక్టుకు అంచనా వ్యయం రూ.6.70లక్షలు కాగా అందులో రూ.2లక్షలు హెచ్‌పీసీఎల్ సబ్సిడీగా అందించింది. ఈ వ్యవస్థ ద్వారా రోజుకు సగటు 40యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుందని, సోలార్ ప్యానెల్స్‌కు సగటు జీవితకాలం 25 సంవత్సరాలు దాని ద్వారా దీర్ఘకాలిక ప్రయోజనాలు కలుగుతాయని అధికారులు పేర్కొన్నారు.

ప్రవీణ్‌కుమార్ రెడ్డికి గన్‌మెన్ల సౌకర్యం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: తెలుగుదేశం పార్టీలో చురుకుగా ఉంటూ పార్టీ కార్యక్రమాలలో విస్తృతంగా పాల్గొంటున్న తెలుగుదేశం పార్టీ మాజీ ఇంచార్జ్ డాక్టర్ జీ.వి ప్రవీణ్‌కుమార్ రెడ్డికి ప్రభుత్వం గన్‌మెన్ల సౌకర్యం కల్పించింది. గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలనలో వైకాపా చేస్తున్న అవినీతి, అక్రమ, అరాచకాలకు అడ్డుగా ఉంటూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటపటిమ సాధించడమే కాకుండా తప్పుడు కేసులో జైలుకు వెళ్లిన సంధర్భాలు ఉన్నాయి. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల నుండి ప్రమాదం ఉందన్న ఇంటలిజెన్స్ వర్గాల సూచనల మేరకు డాక్టర్ జీ.వి ప్రవీణ్‌కుమార్ రెడ్డికి 1+1 గన్‌మెన్లను ప్రభుత్వం ఏర్పాటుచేసినట్లు ప్రవీణ్‌కుమార్ రెడ్డి తెలిపారు.

వాగ్దేవి విద్యా సంస్థలను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు మండలంలోని పెద్దశెట్టి పల్లె గ్రామం నందు వాగ్దేవి విద్యాసంస్థలను ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ప్రారంభించారు. ఈ సంధర్భంగా విద్యాసంస్థల అధినేత హుస్సేన్ రెడ్డికి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి, టీడీపీ నాయకులు రామలింగారెడ్డి, బాబుల్ రెడ్డి, చంద్ర, మల్లికార్జున రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

డ్రైనేజి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని గోపవరం గ్రామ పంచాయతీ పరిధిలోని హౌసింగ్ బోర్డు నందు రూ. 27లక్షల వ్యయంతో డ్రైనేజి పనులను ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ప్రారంభించారు. కూటమి ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధికి పెద్ద పీట వేశామని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, యువ నాయకుడు బచ్చల ప్రతాప్, టీడీపీ నాయకులు దొడియం సుబ్బారెడ్డి, గౌస్, కొండయ్య, ఓబుల్ రెడ్డి, సాకం నాగేశ్వర్ రెడ్డి, సునీల్‌కుమార్ రెడ్డితో పాటు పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

చంద్రబాబు మోసాలకు వెన్నుపోటు

వైసీసీ మహిళా అధ్యక్షురాలు దానమ్మ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి చంద్రబాబు చేస్తున్న మోసాలకు ఈ నెల 4వ తేదీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వెన్నుపోటు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పట్టణ వైఎస్సార్‌సీపీ మహిళా అధ్యక్షురాలు చింతల దానమ్మ పేర్కొన్నారు. సోమవారం నాడు స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చింతల దానమ్మ మాట్లాడుతూ వైసీసీ పాలన జగన్‌మోహన్ రెడ్డి హామీలను నెరవేరుస్తూ నేరుగా మహిళల అకౌంట్లలో డబ్బులు జమ చేసేవారన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిన ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి నెరవేర్చలేదని అన్నారు. సూపర్ సిక్స్ పథకాల అములులో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందన్నారు. పథకాలు రాకపోవడంతో పేద, మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. చంద్రబాబు చేస్తున్న మోసాలను ఎండగట్టేందుకే వెన్నుపోటు కార్యక్రమంలో మహిళలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మీదేవి, పార్వతి, కళావతి, గంగాదేవిలు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ అమలులో విఫలమైన ప్రభుత్వం: సిపిఐ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్: కూటమి ప్రభుత్వం ఎన్నికల వాగ్దానం గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, రెండు ఎకరాల బంజర భూమి కేటాయిస్తామని, ఎన్నికల వాగ్దానం నీటి మాటలైనా అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్, ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్ లు రాష్ట్ర ప్రభుత్వం పూర్తయిన అమలు నోచుకోకపోవడం అంతర్యమేమిటి అని వారన్నారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలు ప్రతి మహిళ కు నెలకు 1500 చొప్పున ఏడాదికి 18,000 ఇవ్వాలని, ఎంతమంది బిడ్డలు కన్నా ప్రతి ఒక్కరికి 15 వేల రూపాయలు తల్లికి వందనం ఇస్తామని, యువతకు నిరుద్యోగ భృతి 3000 అందించి, రెండు లక్షల మంది కి ఉద్యోగాలు కల్పిస్తామని,, ప్రతి మహిళ రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బ్రష్ ప్రయాణం ఏర్పాటు కల్పిస్తామని, ప్రతి రైతు ముఖంలో చిరునవ్వు కనపడే విధంగా ఏడాదికి 20వేల రూపాయలు అందిస్తామని, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల కేటాయిస్తామని చెప్పిన మాటలు నీటి మూటలేనా అని సిపిఐ నాయకులు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న తీరుపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రవి కుమార్, పట్టణ సహాయ కార్యదర్శి కేశవ, కార్యవర్గ సభ్యులు పివి రమణ, చెన్నయ్య, పిరయ్య, రేణుకమ్మ, విశ్వాసమా, గురమ్మ, షాహిదా, శ్రీనివాసులు, వెంగయ్య, హసన్ వల్లి, జ్యోతి, శాఖా కార్యదర్శులు బెల్లం భాష, వెంకటేశ్వర్లు, గురమ్మ, ఆదెమ్మ, తిరుపతి రెడ్డి కాలనీ వాసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

"వెన్నుపోటు" వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-లింగాల: ఈ నెల 4వ తేదీ నిర్వహించనున్న వెన్నుపోటు నిరసన కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను లింగాలలో వైసిపి మండల కన్వీనరు బాబురెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జూన్ 4 వెన్నుపోటు దినోత్సవ ర్యాలీ నిర్వహించాలని నిరసనలు వ్యక్తం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రజలకు హామీలు ఇచ్చి వెన్నుపోటు పొడిచిందని ఇందుకు నిరసనగా ర్యాలీలో నిరసనలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైఎస్ఆర్సిపి రైతు విభాగ కన్వీనర్ సార్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మల్లికార్జున్రెడ్డి మల్లేశ్వర రెడ్డి కృష్ణారెడ్డి మండలంలోని వివిధ గ్రామాల వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

జేఈఈలో 372ర్యాంక్ సాధించిన గణేష్ రాయల్‌కు అభినందన

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో చిన్నమండ్యం మండలం టి చాకిబండ గ్రామం బలిజపల్లె రెడ్డయ్య కుమారుడు రెడ్డి వెంకటగణేష్ రాయల్ అల్ ఇండియా లెవల్లో 372 ర్యాంక్ సాధించిన సందర్బంగా రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డులోని టీడీపీ కార్యాలయంలో సోమవారం రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలక మండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం టీడీపీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు ని మంత్రి రెడ్డయ్య తన కుమారునితో కలిసి వచ్చి ప్రసాద్‌బాబుకి ర్యాంక్ విషయం తెలియజేసారు. ఈసందర్బంగా ప్రసాద్‌బాబు రెడ్డి, వెంకటగణేష్ రాయల్‌ను అభినందించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈకార్యక్రమంలో మంత్రి రెడ్డి భాస్కర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఔట్సోర్సింగ్ సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: ఆర్టీసీలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగు ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం కడప జిల్లా కలెక్టరేట్ స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎపియస్ఆర్టిసి అవుట్సోర్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర ఉప ప్రధానకార్యదర్శి గంగాంజనేయులు మాట్లాడుతూ ఆర్టీసీ కాంట్రాక్టు 7300మంది కార్మికులు కాంట్రాక్ట్ వ్యవస్థ థర్డ్ పార్టీ విధానంలో పని చేస్తున్నాం, థర్డ్ పార్టీ విధానం వల్ల చాలా నష్టపోతున్నాం. ఆర్టీసీలో థర్డ్‌పార్టీ విధానాన్ని రద్దు చేసి, నేరుగా సంస్థ నుంచి జీతం వచ్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కూటమీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొత్త ఔట్సోర్సింగ్ పద్ధతిలో ఆర్టీసీలో పనిచేసిన అవుట్సోర్సింగ్ కార్మికులు కూడా అవకాశం కల్పించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా ప్రధానకార్యదర్శి గంగాంజనేయులు, జిల్లా అధ్యక్షుడు విజయ్, జిల్లా నాయకులు శ్రీనివాసులు, సోమశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూ ఆక్రమణలకు ఏ కులం వారైనా శిక్షార్హులే

- సర్పంచ్ కారుమంచి సంయుక్త

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: సమాజంలో భూ ఆక్రమణలకు పాల్పడిన ఏ కులం వారైనా శిక్షార్హులే అని మైసూరువారిపల్లి గ్రామ పంచాయితీ సర్పంచ్ కారుమంచి సంయుక్త పేర్కొన్నారు. సోమవారం ఉదయం మామిడికాయల యార్డు సమీపంలో ఉన్న నియోజకవర్గ కేంద్ర జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2085 సర్వే నెంబర్‌లో దళితుల భూమి దౌర్జన్యంగా లాక్కుంటున్నారని దళితులు మాట్లాడటంలో వాస్తవం లేదన్నారు. అసలు ఏ సంబంధం లేని జనసేనపార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్రను విమర్శించిన దళితుల మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఆరోపణలు చేసే ముందు ఎవరి క్యారెక్టర్ ఎలాంటిదో తెలుసుకుని మాట్లాడటం నేర్చుకోవాలన్నారు. దళితులను నాగేంద్ర మాట్లాడినట్లు నిరూపిస్తే సర్పంచ్ పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. ఆరోపణలు చేస్తున్న జయరామయ్యకు నాగేంద్ర ఎవరో తెలియదన్నారు. జయరామయ్యకు ఉన్న పాస్ బుక్, పేపర్స్ ఫేక్ అని అధికారులు పేర్కొన్నారన్నారు. జనసేన పార్టీ దళితులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పగడాల వరలక్ష్మి మాట్లాడుతూ నాగేంద్ర అన్న, మా కుటుంబ సభ్యులు పగడాల చంద్రశేఖర్, వెంకటేష్ దళితులను కులం పేరుతో మాట్లాడినట్లు నిరూపిస్తే ఛైర్మెన్ పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. అవాస్తవాలు మాట్లాడడం మానుకోవాలన్నారు. అధారాలు లేకుండా అవాస్తవాలు మాట్లాడితే సహించమని హెచ్చరించారు. ఆలం రమేష్ మాట్లాడుతూ హైకోర్టులో నాగేంద్ర పేరుతో స్టే తెచ్చింది నేనే అన్నారు. జయరామయ్య ఒక్కడి భూమి క్లీన్ చేయలేదని బలిజ సామాజిక వర్గానికి సంబంధించిన వ్యక్తుల భూములను కూడా ఆక్రమణల నుంచి తొలగించారన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం వంక పోరంబోకులో ఎలాంటి కట్టడాలు ఉండవని వీటికి ఎలాంటి పాస్ బుక్‌లు, పేపర్స్ ఉండవని సామూహికంగా వాడుకోవడం తప్ప ఆక్రమించి భూములుగా చూపడం తగదన్నారు. తాతంశెట్టి నాగేంద్ర, పగడాల చంద్రశేఖర్ వెంకటేష్‌లపై దళితులు చేసిన విమర్శలను 5 మండలాల జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తీవ్రంగా ఖండించారు. ఈ సమావేశంలో నరసింహ, వెంకటరమణ, అమర్‌నాథ్, కిషోర్, రామ్మూర్తి, శంకరయ్య, సుధీర్ రెడ్డి, హరి తదితరులు పాల్గొన్నారు.

పిజిఆర్ఎస్ అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలి

- రాయచోటి తహసిల్దార్ నరసింహా కుమార్

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: రాయచోటి మండల తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో మండల ప్రజల నుంచి వచ్చిన అర్జీలను రాయచోటి మండల తాహసిల్దార్ నరసింహకుమార్ స్వీకరించి అర్జీ దారుల సమస్యలు వింటూ పరిశీలించారు. కొన్ని సమస్యలను పరిష్కరించి మరికొన్ని సమస్యలను పరిశీలనలో పెట్టారు. అర్జీదారుల సమస్యను త్వరలో పరిష్కరిస్తామంటూ చెప్పారు. తహసీల్దార్ మాట్లాడుతూ పరిష్కారం కాని సమస్యలు ఏదైనా ఉంటే తన దృష్టికి తీసుకుని రావాలని తహసిల్దార్ ప్రజలను కోరారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ నరసింహ కుమార్ మాట్లాడుతూ వివిధ సమస్యపై కార్యాలయానికి వచ్చిన అర్జీదారుల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఆర్ఐ, వీఆర్వో, సర్వేయర్‌లకు ఆయన ఆదేశించారు.

అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి: డిఆర్వో

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని ఇంచార్జి డిఆర్వో శ్రీనివాసులు జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం సభాభవన్‌లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్)లో ఇంచార్జి డిఆర్వో శ్రీనివాసులు, ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు పారదర్శకంగా పరిష్కార నివేదికను అందివ్వాలని ఆదేశించారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఏ పిడి రాజ్యలక్ష్మి, డ్వామా పీడి ఆదిశేషారెడ్డి, ఐసిడిఎస్ పీడి శ్రీలక్ష్మి, సోషల్ వెల్ఫర్ డిడి సరస్వతి, ఎస్డీసీ వెంకటపతి, జిల్లా రిజిస్ట్రార్ బాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కవి సమ్మేళనానికి ఆహ్వానం

విశాలాంధ్ర-నందలూరు: బ్రహ్మంగారి మఠం లోని శ్రీ అచలానంద ఆశ్రమములో ఈనెల 8వ తేదీన జరుగనున్న కవిసమ్మేళనానికి సనాతన ధర్మసారధి బిరుదాంకితులు, ఒంటిమిట్ట పోతన సాహిత్య పీఠం అధ్యక్షులు, రాజంపేట స్పెషల్ జ్యూడిషల్ మేజిస్ట్రేట్ డాక్టర్ పసుపులేటి శంకర్ ను గౌరవ అతిధిగా ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు కేసిరాజు గజల్ శ్రీనివాస్, కడప జిల్లా సంచాలకులు బొల్లు రామమోహన్ సంయుక్తంగా ఆహ్వానించారు. గుంటూరులో 2026 సంవత్సరం జనవరి నెలలో శ్రీ సత్యసాయి స్పిరిట్యుట్ సిటీ మైదానములో జరిగే 3 వ ప్రపంచ తెలుగు మహాసభలకు స్ఫూర్తి దాయకంగా బ్రహ్మంగారి మఠంలో ఉపోద్ఘాత కవి సమ్మేళనం 500 కవులతో నిర్వహించనున్నారు. తెలుగు భాషభివృద్ధికి, తెలుగు సాహిత్యభివృద్ధికి శంకర్ చేస్తున్న కృషిని గుర్తించి గౌరవ అతిధులుగా ఆహ్వానిస్తున్నామని గజల్ శ్రీనివాస్ తెలిపారు. ప్రపంచ తెలుగు మహాసభల ఉపోద్ఘాత కవిసమ్మేళనానికి తనను గౌరవ అతిధిగా ఆహ్వానించడం సంతోషంగా ఉందని డాక్టర్ శంకర్ తెలిపారు.

ప్రజలను వెన్నుపోటు పొడిచిన కూటమి ప్రభుత్వం: ఎంపీపీ



విశాలాంధ్ర-నందలూరు: కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో రాష్ట్ర ప్రజలను వెన్నుపోటు పొడిచిందని వారి తరఫున ప్రభుత్వంపై ఒత్తిడించేందుకు జూన్ 4న రాజంపేటలోని ఆర్ అండ్ బి బంగ్లా వద్ద తలపెట్టిన వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి పిలుపునిచ్చారు. నందలూరు మండల పరిధిలోని వైయస్ఆర్ సీపీ నాయకులు వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా పెద్ద సంఖ్యలో రావాలని కోరారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలను నిలువునా మోసగించిన కూటమి ప్రభుత్వం ఏడాది పాలనను నిరసిస్తూ వైఎస్ ఆర్సిపి అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి 4వ తేదీన వెన్నుపోటు దినం నిర్వహించాలని పిలుపునిచ్చారన్నారు. కూటమి ప్రభుత్వంలో ఒక్క పెన్షన్ తప్ప ఏ పథకం అమలు చేశారో చెప్పాలన్నారు. సంపద సృష్టించి సంక్షేమాన్ని అమలు చేస్తామని చెప్పిన చంద్రబాబు నాయుడు అదే సంపదను కొల్లగొడుతున్నారన్నారు. పిల్లనిచ్చిన మామకు ఎలా వెన్నుపోటు పొడిచారో అధికారంలోకి వచ్చేందుకు మోసపూరిత హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం చంద్రబాబు నాయుడు ప్రజలకు వెన్నుపోటు పొడిచారన్నారు. ప్రజల పక్షాన పోరాడేందుకు వైఎస్ఆర్సిపి ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. అనంతరం వెన్నుపోటు దినం పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు భూమన శివ శంకర్ రెడ్డి, గొబ్బిళ్ళ త్రినాథ్, గడికోట వెంకట సుబ్బారెడ్డి,శ్రీధర్ గౌడ్, అనుదీప్ జయసింహ, అరిగెల సౌమిత్రి, పల్లె మాధవి, గుండు మల్లికార్జున రెడ్డి, నడివీధి సుధాకర్, గుణయాదవ్, గీతాల నరసింహారెడ్డి, బూసి రెడ్డి రాజశేఖర్ రెడ్డి, షావలి, భాస్కర్ యాదవ్, అజీజ్, ఇబ్బు బాయ్, కాకి చంద్ర, పొదిలి దేవి, మోదుగుల చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

భూ పోరాటాలకు సిద్ధమవుతాం: సీపీఐ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీ మేరకు పేదలకు ఇండ్లు, ఇంటి స్థలాల పంపిణీ చేపట్టకపోతే మిగులు భూములలో సీపీఐ జండాలు పాతి అర్హులైన పేదలకు పంచుతామని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.రామయ్య అన్నారు. సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటి స్థలాలకై తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నాకు పిలుపునిచ్చిన నేపథ్యంలో సీపీఐ ఏరియా కార్యదర్శి పి.సుబ్బరాయుడు ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో బి.రామయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా అర్హులైన పేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు రెండు ఎకరాలు సాగు భూమి అందిస్తానన్న వాగ్దానాన్ని మరిచిపోవద్దని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలో జగనన్న కాలనీలు పూర్తి కాకుకుండా అలాగే పెండింగ్‌లో ఉన్నాయని వాటిని రెండు సెంట్లుగా మార్చి అర్హులైన వారందరికి అందిస్తానని గద్దెనెక్కిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పదేపదే వల్లే వేసే మాటలు తప్ప ఆచరణలో భూ సర్వేలు గాని నూతనంగా భూములు కొనుగోలు గాని చేపట్టలేదని అన్నారు. భూకబ్జాదారులు ప్రభుత్వ బంజరు భూములు అన్ని ఎకరాలు ఎకరాలు ఆక్రమించుకున్న వాటిపై ఇంతవరకు పరిశీలన కూడ రెవెన్యూ యంత్రాంగాన్ని పంపలేదని వారన్నారు. విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తామని నూతనంగా పెంచమని నాడు హామీ ఇచ్చి నేడు ఇచ్చిన హామీలకే తిలోదకాలిచ్చినటువంటి ఘనత చంద్రబాబుదే అన్నారు. ప్రభుత్వ స్థలాలలో 150గజాలు ఆక్రమించుకున్న పేదలకు రిజిస్ట్రేషన్లు చేస్తామని చెప్పి జీవోలు విడుదల చేసి ఇంతవరకు కడప జిల్లాలో ఆచరణలో అమలు పెట్టలేదని అన్నారు. చంద్రబాబును నమ్మి ప్రజలు ఏడాది కాలంగా ఇండ్ల స్థలాలకై ఇచ్చిన అర్జీలు బుట్టదాఖలవుతున్నాయని ఈ దశలో భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐగా ప్రభుత్వ బంజరు భూముల్లో ఎర్రజెండాలు పాతి పేదలకు పంచుతామని వారు హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో సీపీఐ ఏరియా సమితి సభ్యులు ధనిరెడ్డి శివారెడ్డి, వై.హరి, మద్దిలేటి, యేసోబు, ప్రమీల, సుజాత, హుస్సేనమ్మ, చెన్నమ్మ, ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి పీటర్ తదితరులు పాల్గొన్నారు.

పెరాలసిస్ బాధితురాలికి ఆర్థిక సాయం అందజేత

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: మండలంలోని వెంకటరెడ్డిపల్లి అరుంధతివాడకు చెందిన నగిరిపాటి గంగయ్య భార్య చంద్రమ్మ పెరాలసిస్ వ్యాధితో బాధపడుతున్న విషయాన్ని స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మెన్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి సతీమణి తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి దృష్టికి తీసుకుపోవడంతో తక్షణం స్పందించిన వరలక్ష్మి సోమవారం స్వయంగా వెంకటరెడ్డిపల్లి అరుంధతివాడలోని చంద్రమ్మ నివాసానికి వెళ్లి ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ ద్వారా 50 వేల రూపాయలు చెక్‌ను అందజేసి వారిలో సంతోషాన్ని నింపి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో చింతల రవీంద్రారెడ్డి, గండా సుబ్బరామిరెడ్డి, స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

వెన్నుపోటు దినోత్సవం పోస్టర్ ఆవిష్కరణ

- మండల కన్వీనర్ రామస్వామి రెడ్డి

విశాలాంధ్ర-సుండుపల్లె: మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు శాసనసభ్యులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి మిథున్ రెడ్డి, రఘునాథరెడ్డి ఆదేశాల మేరకు మండల కన్వీనర్ రామస్వామి రెడ్డి ఆధ్వర్యంలో వెన్నుపోటు దినోత్సవం పోస్టర్ ఆవిష్కరణను బస్టాండు కూడలిలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలను మోసం చేసిన చంద్రబాబు, కూటమి ప్రభుత్వంతో ప్రజలకు ఒరిగేదేమీ లేదని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా గద్దే దింపేది ఖాయమన్నారు, వైసీపీ నాయకులు,కార్యకర్తలు జూన్ 4వ తేదీ బుధవారం రాజంపేట కేంద్రంగా జరగబోయే వెన్నుపోటు దినోత్సవాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు అబద్ధపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రజలను మోసం చేయడం, వెన్నుపోటు పొడవడం కొత్త ఏమీ కాదని, నాడు ఎన్టీఆర్‌కు నేడు ప్రజలకు వెన్నుపోటు పొడిచారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది పాలనలో ప్రజలకు చేసింది శూన్యమని విమర్శించారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల పేరిట అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ప్రజలందరినీ మోసగించారని , ప్రజలకు అండగా వైఎస్ఆర్సిపి ప్రజల పక్షాన పోరాడుతున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు ఆరంరెడ్డి, బూత్ కమిటీల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెహమాన్‌ఖాన్, జడ్పిటిసి ఇస్మాయిల్, జిల్లా గిరిజన అధ్యక్షుడు చంద్ర నాయక్,సర్పంచ్ రామా జయచంద్ర, ఎంపీటీసీలు నసీమాభాను, ఆదంఖాన్, రఫిక్, శంకర, చింటూ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పురం రామ్మూర్తి ఘన సన్మానం

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన అధ్యక్షుడిగా ఎంపికైన టిడిపి బిసి నాయకులు పురం రామ్మూర్తికి, ఉపాధ్యక్షుడిగా ఎంపికైన పోతిరెడ్డి సురేందర్ రెడ్డిని దృశ్యాలువా కప్పి గజమాలతో పీలేరు బండ్ల వంక యూత్, ఎంఆర్‌పిఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పి ఎస్ పీలేరు నియోజకవర్గం ఇంచార్జ్ గండికోట వెంకటేష్, ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు నాయకులు విజయభాస్కర్, శ్రీరాములు, టిడిపి యువ నాయకులు ఖాదర్, సురేష్, మల్లీ, మేస్త్రి రాజా, ఆర్ఎస్ మహి, బాబ్రీ, వినీల్, రమణ నాయక్, అంజి తదితరులు పాల్గొన్నారు.

తిరుమల ఎక్స్‌ప్రెస్ రైలు నిలిపినందుకు ధన్యవాదములు

విశాలాంధ్ర-కొండాపురం: కడప నుండి విశాఖపట్నంకు వెళ్లే తిరుమల ఎక్స్‌ప్రెస్ రైలు గతంలో కడపకు చేరిన తరువాత అక్కడ నీరు నింపుకోవడం కోసం మరియు క్లీనింగ్ కోసం సుమారు 70కి.మీ వరకు ప్రయానించి కొండాపురం చేరుకునేది. కానీ ఇక్కడ నుండి తిరుగు ప్రయాణంలో టిక్కెట్లు ఇవ్వడం కానీ, ప్రయాణీకులు రైలులో ప్రయానం చేయడానికి అనుమతి లేదు. రైలు నిలుపుదల చేసి టిక్కెట్లు ఇవ్వాలని కోరుతూ రైల్వే కన్సల్టెటివే కమిటీ సభ్యులు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పలు రకాలుగా నిరసనలు చేస్తూ అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతిపత్రం అందజేశారు. ఈ విశయంపై స్థానిక శాసనసభ్యులు ఆదినారాయణ రెడ్డి చొరవతో స్పందించిన రైల్వే అధికారులు రైలును గుంతకల్ వరకు పొడిగించడంతో పాటు కొండాపురంలో నిలపడానికి అనుమతులు ఇవ్వడం జరిగింది. సోమవారం రోజు ప్రత్యేక రైలు కొండాపురంనకు చేరుకోవడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ పూజలు చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా అధికారులకు, ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా కోవిడ్ కారణంగా ఆగిపోయిన అన్ని రైళ్లను పునరుద్ధరణ చేయాలని కోరారు. ప్రయాణీకులు టికెట్లు కొనుగోలు చేయాలనీ దీని వల్ల రైల్వే అభివృద్ధి చెందడంతో పాటు మరిన్ని రైళ్లు నిలపడం కోసం మనం ప్రయత్నం చేయడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మనోహర్ బాబు, శ్రీరామిరెడ్డి, నగేష్, వెంకటరమణ, సుబ్బారావు, ప్రభాకర్ రావు, ఖాదర్‌బాష, సద్దాం, ఇమ్మానియేల్, రామసుబ్బయ్య, భాస్కర్, సాయి, ప్రసాద్ పాల్గొన్నారు.

క్షయ రహిత పీలేరుకు బాధ్యత వహిద్దాం: డాక్టర్ నాగవేణి

విశాలాంధ్ర-పీలేరు: క్షయ వ్యాధి లక్షణాలను ముందస్తు గుర్తించే అవగాహనతో టిబి వ్యాధి అంతం సాధ్యమని డాక్టర్ నాగవేణి, డాక్టర్ రమేష్ రెడ్డి సంయుక్తంగా తెలిపారు. టిబి ముక్తభారత్ అభియాన్ విస్తృత క్యాంపెయిన్ ప్రారంభోత్సవ ర్యాలీ, కార్యక్రమంలో డాక్టర్లు పాల్గొని ప్రసంగించారు. ఆరోగ్యకర అలవాట్లు ప్రజల్లో కల్పిస్తూ పోషకాహార లోపాలుగల వారు, మధుమేహం, హెచ్ఐవి, ధూమపానం, మద్యపానం, టిబి వ్యాధిగ్రస్తుల కుటుంబ సభ్యులను, హానికర అలవాట్లుగలవారిని గుర్తించి, వ్యాధినిర్ధారణ, తక్షణ చికిత్స, కోసం అందరూ పాటుపడాలని, అప్పుడే వ్యాధులు మరణాలు భారీగా తగ్గి 2030నాటికి టిబి రహిత భారతదేశం సాధ్యపడుతుంది డా:నాగవేణి, రమేష్ రెడ్డి సంయుక్తంగా తెలియజేశారు. టిబి అంతం అందరి పంతం అంటూ నినాదాలుతో ర్యాలీ మరియా టిబి పర్యవేక్షకులు పవన్ కార్యక్రమంలో పాల్గొన్న అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డా: రమేష్ రెడ్డి, డా:రాధ మాధవి, సిహెచ్ఓ జయలక్ష్మి,వ్యాధి పర్యవేక్షకులు పవన్, మోహన్, శ్రీను, పిహెచ్‌సి తలుపుల, రేగల్లు, ఏయన్‌యంలు, సిహెచ్ఓలు, ఆశా కార్యకర్తలు పాల్గోన్నారు.

మలేరియాపై అవగాహన అవసరం

విశాలాంధ్ర-వేముల: వేల్పులలో మలేరియా నివారణ మాసోత్సవాల సందర్భంగా వేల్పుల గ్రామంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు దోమకాటు వల్ల కలిగే వ్యాధులు ముఖ్యంగా మలేరియా, డెంగ్యూ, గురించి వివరించబడింది. దోమల వృద్ధిని అరికట్టే విధానాలు, ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచడం, నీటి నిల్వలను తొలగించడం, దోమకాటు గురి కాకుండ దోమతెరాలు వాడటం వంటి విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించడ మైనది ప్రత్యేకంగా గర్భిణులు, చిన్నపిల్లలు, వృద్ధులు ఈ వ్యాధులకు గురికాకుండా వారి కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రమేష్, సి.హెచ్.ఓ. వీణా కుమారి, ఆరోగ్య కార్యకర్తలు శ్రీనివాసులు, నాగేశ్వరి, ఆశా కార్యకర్తలు శాంతి, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

యోగాంధ్ర డే ని విజయవంతం చేయండి: ఎపిఎం

విశాలాంధ్ర-వేముల: యోగాంధ్ర డేని విజయవంతం చేయాలి అని వేముల మండలం స్థానిక స్త్రీ శక్తి భవన్ నందు కమ్యూనిటీ కోఆర్డినేటర్ల సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ఆంజనేయులు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రభుత్వం జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని మండల వ్యాప్తంగా మహిళా సంఘ సభ్యులను రిజిస్ట్రేషన్ చేసి భాగస్వాములు చేయడం చేయాలని సూచించారు. జూన్ 27వ తేదిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన వనం మనం కార్యక్రమంలో భాగంగా ప్రతి మహిళా రెండు మొక్కలు ఇంటి ఆవరణలో నాటే కార్యక్రమాన్ని డ్వాక్రా మహిళలు విజయవంతం చేయాలని తగిన ఏర్పాట్లు క్షేత్రస్థాయిలో చేసుకోవాలని సూచించారు. బయోమెట్రిక్ ద్వారా రుణాలు కావాలని అడిగిన ప్రతి మహిళ కు వెంటనే రుణాలు మంజూరు చేయుటకు చర్యలు చేపట్టాలని కోరారు. డ్వాక్రా సంఘాల్లో చదువురాని మహిళలను గుర్తించి వారిని ఉల్లాష్ కార్యక్రమంలో ద్వారా డిజిటల్, ఫంక్షనల్ విద్యను అందించేటందుకు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్లు జ్యోతి జైపాల్ గంగరాజు నాగేశ్వరి హరికృష్ణ మండల సమాఖ్య అకౌంటెంట్ చిన్న రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెన్నుపోటు దినాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర-పీలేరు: వైసీపీ అధ్యక్షులు మాజీ సీఎం వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆంధ్ర రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను మోసాలను ఎండగడుతూ చంద్రబాబు చేసిన దౌర్జన్య కాండను, పేద ప్రజలను అనేక ప్రలోభాలకు గురిచేసి మోసపూరిత హామీలతో మోసగించిన చంద్రబాబు పాలనపై నిరసనగా రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ,పీలేరు మాజీ శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి సారధ్యంలో పీలేరు నియోజకవర్గంలో ఈనెల నాలుగవ తేదీ వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమం జరగనుందని పీలేరు మండల కన్వీనర్ దండు జగన్మోహనరెడ్డి, పీలేరు సర్పంచ్ హబీబ్ బాషా తెలిపారు. పీలేరు మండలం లోని మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీ, ఎంపీటీసీలు, జడ్పిటిసి, వివిధ హోదాలలో గల అనుబంధ విభాగాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, వైస్ ఎంపీపీలు సర్పంచులు, ఎంపీటీసీలు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతాం

విశాలాంధ్ర-వాల్మీకిపురం: రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలనతో పాటు రాష్ట్ర ప్రభుత్వం పాలనా వైఫల్యం చెందినదని స్థానిక మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు సోమవారం పట్టణంలోని బైపాస్ రోడ్డులో ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పాల్గొని ప్రసంగించారు అంతకు మునుపు జూన్ 4వ తేదీన అన్ని మండల కేంద్రాల్లో నిర్వహించే వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని మండలాల వ్యాప్తంగా పెద్ద ఎత్తున వైకాపా కార్యకర్తలు నాయకులు తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే పిలుపునిచ్చారు గత ఎన్నికల్లో ప్రజలకు హామీలు ఇచ్చి వాటిని గాలికి వదిలేసిన తెదేపా ప్రభుత్వాన్ని నిలదీస్తూ నిరసనలు వ్యక్తం చేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మాజీ సభ్యులు చింతల శివానందరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శివారెడ్డి, మైనారిటీ నాయకుడు అబుల్ కలీం ఉపసర్పంచి కేశవరెడ్డి నాయకులు నీళ్ల భాస్కర్ జర్రావారిపల్లి సర్పంచ్ ముని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సౌకర్యార్థమే ప్రజా పంపిణీ వ్యవస్థలో మార్పులు

విశాలాంధ్ర-వాల్మీకిపురం: ప్రజల సౌకర్యార్థమే ప్రజా పంపిణీ వ్యవస్థలో మార్పులకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మార్కెట్ కమిటీ చైర్మన్ కోసూరు చంద్రమౌళి అన్నారు సోమవారం స్థానిక రామాలయం ఎదురుగా ఉన్న చౌక దుకాణంలో చైర్మన్ చంద్రమౌళి స్థానిక తెదేపా నాయకులతో కలిసి ఇత్యవసర సరుకులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వలన ఉదయం ఐదు గంటల నుంచి బియ్యం కోసం నిరీక్షించాల్సి వచ్చేదని అలాంటి లోపాలను సరిదిద్దుతూ గతంలో మాదిరి రెండు వారాలపాటు చౌక దుకాణాల్లో ఉదయం సాయంత్రం బియ్యం పంపిణీ కార్యక్రమం అమల్లో ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజేంద్ర చారి తెదేపా నాయకులు పివి నారాయణ టమాటా రామచంద్ర, లబ్ధిదారులు పాల్గొన్నారు.

నూతన మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం

విశాలాంధ్ర-వాల్మీకిపురం: స్థానిక టమోట మార్కెటు యార్డు ఆవరణలో ఈనెల 4వ తేది బుధవారం ఉదయం 10గంటలకు జరిగే నూతన మార్కెటు కమిటీ ప్రమాణ స్వీకారోత్సవాన్ని జయప్రదం చేయాలని తెదేపా కార్యకర్తలు, నాయకులను ఉద్దేశించి తెదేపా రాష్ట్ర కురబ కార్పొరేషన్ డైరెక్టర్ వల్లిగట్ల వెంకట్రమణ, మండలపార్టీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డిలు సోమవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్కుమార్రెడ్డి లత పాటు ప్రముఖ నాయకులు పాల్గొంటారని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న తెదేపా నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు.

మూడు వరాలు ఇవ్వాల్సిందే: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: విభజన సందర్భంగా అప్పటి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మూడు వరాలు ఇవ్వాల్సిందేనని మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డి స్పష్టంచేశారు. ఆయన మాట్లాడుతూ విభజన జరిగి 11ఏళ్లు పూర్తయినా వాటి అమలుకు నోచుకోలేదన్నారు. అప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వం నవ్యాంధ్ర ప్రదేశ్‌కు ప్రత్యేక హొదా..ప్రత్యేక ప్యాకేజీ.. విభజన చట్టంలో వివిధ సెక్షన్ల క్రింద , షెడ్యూల్ల క్రింద 5లక్షల కోట్ల రూపాయల మేరకు కేంద్రం రాష్ట్రానికి ఆర్థిక సాయం చేయడం. ఈ 3 వరాలు అమలై వుంటే ఈ పాటికి సీమాంధ్ర స్వర్ణాంధ్ర అయి ఉండేదన్నారు. విభజన అనంతరం కాంగ్రెస్ అధికారం లోకి వచ్చి వుంటే ఈపాటికి అన్ని వరాలు అమలై ఉండేవని, దురదృష్ట వశాత్తూ రాష్ట్ర విభజన అనంతరం కేంద్రం లో బిజెపి,రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీలైన తెలుగు దేశం,వైకాపా అధికారంలోకి రావడంతో అమలుకు నోచుకోలేదన్నారు. ప్రత్యేక హొదా రాష్ట్రానికి సంజీవిని.హక్కు.భిక్ష కాదు.మోడీ ప్రభుత్వ మోసగారి తనం వల్ల అమలు కాలేదు. విభజన చట్టం లో సెక్షన్ 46 కింద రాయల సీమకు, ఉత్తరాంధ్రకు బుందేల్ ఖండ్ తరహా ప్యాకేజీని కేంద్రం రాష్ట్రానికి ఇవ్వాలి.కానీ ఇవ్వ లేదన్నారు. 3వ వరం క్రింద దాదాపు రు 5 లక్షల కోట్ల రూపాయల సాయం కేంద్రం రాష్ట్రానికి అందించాలి.అందులో 1.సెయిల్ ఆధ్వర్యంలో కడప జిల్లాలో ఉక్కు కర్మాగారం నిర్మించాలి. కానీ నిర్మించ లేదు. 2.దుగరాజ పట్నం వద్ద మేజర్ ఓడ రేవు నిర్మించాలి.కానీ నిర్మించ లేదు. పోలవరం జాతీయ ప్రాజక్టును త్వరితగతిన పూర్తి చేయాలి.కానీ నత్త నడకన సాగుతోందన్నారు. రాజధాని నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రాంట్ రూపంలో నిధులు ఇవ్వాలి.కేవలం రు 2500 కోట్లు ఇచ్చి మిగతాది అప్పు తెచ్చుకోమని చెప్పిందన్నారు. విభజన జరిగిన సంవత్సరం లోపు చట్టం లోని తొమ్మిదవ, పదవ షెడ్యూల్ల క్రింద ఉన్న సంస్థలను విభజించి రాష్ట్రంలో ఏర్పాటు చేయాలి.కానీ చేయలేదు. అసెంబ్లీ నియోజక వర్గాలను 175 నుంచి 225 కు పెంచాలి.కానీ పెంచ లేదు. విశాఖ,విజయవాడ మెట్రో రైల్లు ఏర్పాటు చేయాలి.కానీ ఎర్పాటు చేయలేదు. విశాఖ, విజయవాడ, తిరుపతి విమానాశ్రయాలను అంతర్జాతీయ విమానాశ్రయాలుగా చేయాలి. కానీ చేయలేదన్నారు. .కాకినాడ పెట్రో కెమికల్ కాంప్లెక్స్ రాలేదు. .విశాఖ - చెన్నై పారిశ్రామిక కారిడార్ పూర్తి కాలేదు. గిరిజన,సెంట్రల్,వ్యవసాయ,పెట్రోలియం విశ్వ విద్యాలయాలు పూర్తి కాలేదు..కృష్ణా నదీ యాజమాన్య బోర్డు కార్యాలయం రాష్ట్రం లో ఏర్పాటు కాలేదు. విభజన చట్టం ప్రకారం కేంద్రం ఆంధ్ర ప్రదేశ్ కు ఇవ్వాల్సింది కొండంత.కానీ ఇచ్చింది మాత్రం గోరంత. ప్రస్తుతం టిడిపిపై ఆధారపడి కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం మనుగడ సాగిస్తూ వుంది.కనీసం ఇప్పుడైనా చట్ట ప్రకారం కేంద్రం నుండి రాష్ట్రానికి రావలసిన వాటిని సాధించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు.

గాలివీడు డిటిపై జెసికి ఫిర్యాదు

విశాలాంధ్ర-రాయచోటి: దళితుల అనుభవంలో ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జా చేసి ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా, ఎటువంటి అనుమతులు లేకుండా, బోరు బావి తవ్విన పుల్లారెడ్డి గారి సుబ్బారెడ్డి, అతని చేత బాధింపబడ్డ దళిత కుటుంబానికి వ్యతిరేకంగా, దళిత కుటుంబానికి నష్టం జరిగే విధంగా వ్యవహరిస్తూ, విధులను దుర్వినియోగ పరుస్తూ, బంధు ప్రీతితో సుబ్బారెడ్డికి అనుకూలంగా వ్యవహరించిన గాలివీడు మండల డిప్యూటీ తహసిల్దారు శ్రీధర్ రెడ్డిపై విచారణ జరిపించి, ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టరేట్లోని ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ కు దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి మండెం సుధీర్ కుమార్ బాధిత దళిత కుటుంబ సభ్యులతో కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. స్పందించిన జేసి రాయచోటి ఆర్డిఓ శ్రీనివాసులను విచారణకు ఆదేశించడం జరిగింది. కార్యక్రమంలో దళితుడు వెంకటరమణ అతని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఆలయ భూమలపై మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యలు అర్థరహితం

విశాలాంధ్ర-వేంపల్లి: ఆలయ భూములపై వైసిపి నేత, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని బ్రాహ్మణ చైతన్య వేదిక నాయకులు సూగురు రఘునాథ రావు పి వి ఎస్ వి ప్రసాదరావులు ఒక ప్రకటన లో తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయం భూములు కౌలు కు ఇవ్వక దేవస్థానం అధికారులు సాగు చేస్తారా అని ప్రశ్నించారు. గతం లోకూడా ప్రభుత్వం ఇదే విధం గా చేయలేదా అని ప్రశ్నించారు. కౌలు లేదా లీజ్‌కు చేసుకొనే వ్యక్తులు సక్రమంగా దేవాదాయ శాఖకు డబ్బులు చెల్లించే టప్పుడు కొనసాగించడంలో తప్పు లేదన్నారు. గతంలో దేవాలయం భూములు ఖబ్జా చేస్తే మాట్లాడని వ్యక్తులు నేడు మాట్లాడం హాస్యాస్పదమని అన్నారు. దేవాలయం భూములు విషయంలో కూటమి ప్రభుత్వం ఏదో చేస్తున్నదని ప్రకటనలు చేయడం మంచిది కాదన్నారు. గత ప్రభుత్వంలో దూపా దీప నైవేద్యం కింద ప్రకటన తప్ప ఆచరణ లేదని నేడు కూటమి ప్రభుత్వం అమలు చేసిందని అన్నారు. బ్రాహ్మణ జాతికి హిందూసమాజానికి నష్టం జరగడం లేదని ప్రస్తుత ప్రభుత్వంలో అభివృద్ధి జరుగుతుందని అనవసర విమర్శలు చేయడం మానుకోవాలని విజ్ఞప్తి చేశారు. గతంలో బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మెన్‌గా ఉండి అన్ని పథకాలు నిర్వీర్యం చేయలేదా అని ప్రశ్నించారు. గరుడ పథకం కింద వందల మంది బ్రాహ్మణలు దరఖాస్తూ చేసుకొని వున్న ఒక్కటి కూడా పరిష్కారం చేయలేదని అటువంటి మీరు బ్రాహ్మణల లబ్ది గురించి మాట్లాడం హాస్యస్పదమన్నారు. అధికారంలో వున్నప్పుడు గుర్తు రాని బ్రాహ్మణులు ఇప్పుడు గుర్తుకొచ్చారా అని ప్రశ్నంచ్చారు. మనము చేయలేక వేరొకరి పై ఆరోపణలు చేయడం మంచిది కాదన్నారు. శాసన సభ్యుడి గా కార్పొరేషన్ ఛైర్మెన్ గా టీటీడీ బోర్డు మెంబెర్ గా మీరు బ్రాహ్మణులకు హిందూసమాజానికి చేసిన మేలు చెప్పాలని ప్రశ్నించారు. ఇప్పటి కైనా అసంబద్ధ ఆరోపణలు మానుకొని. అందరం బ్రాహ్మణ జాతి అభివృద్ధికి దోహదపడతామన్నారు.

వెన్నుపోటు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర-జమ్మలమడుగు: చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అవుతున్నప్పటికీ సూపర్ సెక్స్ పథకాలు అమలు చేయకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచిన కూటమి పాలనను నిలదీస్తూ జూన్ 4వ తేదీన వెన్నుపోటు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం జమ్మలమడుగు పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ కడపలో మహానాడు నిర్వహించిన కార్యక్రమంలో కనీసం చంద్రబాబు నాయుడు ప్రజలకి ఇచ్చిన 146 హామీలను అమలు చేస్తామని చెప్పకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. 50 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్లు, 18 సంవత్సరాలు మహిళలకు 1500 రూపాయలు, నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి తదితర హామీలను ఎప్పుడు అమలుపరుస్తారో చెప్పకపోవడం సరైంది కాదన్నారు.కుటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఎప్పుడు నెరవేరుస్తారో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిమాండ్ చేశారు. ఈనెల 4వ తేదీ ఉదయం 11 గంటలకు పార్టీ కార్యాలయం నుండి ఆర్డిఓ కార్యాలయానికి బయలుదేరి ఆర్డీవో కు వినతిపత్రం అందిస్తామన్నారు. అనంతరం జమ్మలమడుగు పట్టణంలోని ప్రధాన కూడల్లో నుండి ర్యాలీ పార్టీ కార్యాలయానికి చేరుకుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గజ్జల లక్ష్మయ్య, బడిగింజల జనార్ధన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రేషన్ పంపిణీ హర్షనీయం

విశాలాంధ్ర-వేంపల్లి: దుకాణాల ద్వారా రేషన్ కార్డు దారులకు బియ్యం పంపిణీ చేయడం హర్షణీయమని జిల్లా టీడీపీ కార్యదర్శి సింగారెడ్డి జయ రామి రెడ్డి , రాష్ట్ర గిరిజన కార్పోరేషన్ డ్కెరెక్టర్ మేదర రవికుమార్‌లు తెలిపారు. ఈ మేరకు వారు ఆదివారం వేంపల్లి మండలం లోని చింతలమడుగు పల్లెలో 1134009 నంబర్ గల సింగారెడ్డి అరుణకు చెందిన చౌక ధరల దుకాణాన్ని వారు ప్రారంభించారు. 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు చౌక ధరల దుకాణాల ద్వారా బియ్యం, చక్కెర, కందిపప్పు తదితర వస్తువులను కార్డుదారులకు అందించనున్నట్లు వారు వెల్లడించారు. 1 నుంచి 15వ తేది వరకు కార్డుదారులకు అందుబాటులో ఉండి బియ్యం పంపిణీ చేయాలని వారు సూచించారు. అనంతరం కొంతమంది కార్డుదారులకు వారి చేతుల మీదుగా రేషన్ బియ్యం ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టైగర్ రామాంజనేయులు, మేలంగి వెంకటరమణ, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓటమి గెలుపు సహజమే

- టిడిపి మండల నాయకుడు శ్రీధర్ రెడ్డి

విశాలాంధ్ర-వీరబల్లి: మండలంలోని క్రికెట్ క్రీడాకారులు ఒక మ్యాచ్ ఓడిపోయినంత మాత్రాన ఎవరు కూడా దిగులు చెందకూడదని ఓటమి నుంచే గెలుపు సోపానాలు వేసుకోవాలని టిడిపి మండల నాయకుడు తాటిగుట్ల శ్రీధర్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన ఆర్థిక సౌజన్యంతో వీరబల్లి క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో సుండుపల్లి లో జరుగుతున్న చప్పిడి మహేష్ నాయుడు క్రికెట్ టోర్నమెంట్‌కు వీరబల్లి నుండి ఒక టీం ను పంపించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు క్రమ ప్రతిభను మెరుగుపరుచుకునే క్రమంలో భాగంగా ఇలాంటి టోర్నమెంట్లు సహాయ పడతాయన్నారు. ముఖ్యంగా ఇలాంటి టోర్నమెంట్లో ఆడడం వలన క్రీడాకారులు తమ సత్తా ఏంటో తెలుస్తుంది అన్నారు. ఏది ఏమైనప్పటికీ వీరబల్లి నుండి వెళ్లిన ప్రతి క్రీడాకారునికి ఆయన అభినందనలు తెలియజేశారు. అనంతరం టోర్నమెంట్లో రాజంపేట జట్టుతో తలపడిన వీరబల్లి క్రికెట్ క్లబ్ జట్టు ఓటమిపాలైందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటమి గెలుపుకు సోపానం లాంటిదని, ఓడిపోయిన క్రికెట్ టీమే భవిష్యత్తులో గెలిచే ఆస్కారం మెండుగా ఉంటుందని హితవు పలికారు. ముఖ్యంగా యువతను ప్రోత్సహించేందుకే ఇలాంటి టోర్నమెంట్ పెట్టిన సుండుపల్లి చప్పిడి మహేష్ నాయుడును అభినందించారు. ఓడిన క్రీడాకారులు అందరికీ ఇదొక మంచి అవకాశం అని మిమ్మల్ని మీరు మెరుగుపరుచుకునేందుకు ఒక గొప్ప సంకేతం అని వచ్చే టోర్నమెంట్లో బాగా ఆడి గెలవాలని ప్లేయర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

శ్రీవారి ఆలయంలో పవిత్రోత్సవాలు

విశాలాంధ్ర-వేంపల్లి: స్థానిక శ్రీవారి ఆలయంలో సోమవారం పవిత్రోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ సంప్రోక్షణ, కుంభాబిషేకం నిర్వహించిన అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి మూలవిరాట్‌కు ప్రత్యేక అలంకరణ చేశారు. కార్యక్రమంలో సర్పంచు శ్రీనివాసులతో పాటు భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఘనంగా శివ డ్యాన్స్ అకాడమీ 22వ వార్షికోత్సవం

విశాలాంధ్ర -రాజంపేట : శివ డాన్స్ అకాడమీ 22వ వార్షికోత్సవ వేడుకలు ఎస్.ఏ1 కళ్యాణ మండపంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు ముగ్ధ మనోహరంగా శాస్త్రీయ, జానపద, సినీ నృత్యాలు, కరాటే, నాన్ చాక్, సంగీతం, చిత్రలేఖనం ప్రదర్శనలు నిర్వహించారు. శివ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో అద్భుతమైన సాంస్కృతిక విన్యాసాలతో ఆద్యంతం ఆహుతులను మంత్రముగ్ధులను చేశారు. సుమారు 120 మంది కూచిపూడి నృత్య విద్యార్థినీలతో ఒకేసారి, ఒకే వేదికపై ఆకట్టుకునే ఆహార్యం, హావభావాలతో, అభినయంతో నృత్య విన్యాసం అదరహో అనిపించారు. జానపదం, సినీ నృత్యాలు, కరాటే, నాన్ చాక్, చిత్రలేఖనం, సంగీతం వంటి ప్రదర్శనలు సభికులను ఔరా అనిపించాయి. ఈ వేసవి సెలవులను చిన్నారులు సద్వినియోగం చేసుకునే విధంగా శివ డాన్స్ అకాడమీ అవకాశం కలిగించినందుకు మాస్టర్ పెనిగల పాటి శివప్రసాద్ కు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ చిత్రకారుడు నాయిని గిరిధర్, వేణు, అనురాధ, గంగారామ్ తదితరులు పాల్గొని చిన్నారులకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

జూన్ 5న కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన : ఏఐటీయూసీ

విశాలాంధ్ర-కడప రూరల్ : ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న శానిటేషన్ (ఆయా) వర్కర్లకు 3 నెలలు పెండింగ్ వేతనాలు చెల్లించి సామాజిక భద్రతా చట్టంలో భాగంగా పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించి కనీస వేతనాలు ఇవ్వాలని జూన్ 5న కడప కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన ధర్నా కార్యక్రమం జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ కేసీ.బాదుల్లా విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఏఐటీయూసీ నగర కార్యదర్శి ఉద్దే మద్దిలేటి ఆయాలు కుమారి నాగలక్ష్మి వెంకటేశ్వరి లు పాల్గొన్నారు.

పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు ఇంటి స్థలాలు

నిర్మాణానికి 5 లక్షలు ఇవ్వాలి - సీపీఐ, ఏఐవైఎఫ్

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : కబ్జాదారుల నుండి ప్రభుత్వ భూమిని విముక్తి చేసి అర్హులైన పేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలము ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు రెండు ఎకరాల సాగు భూమి, టిడ్కో ఇల్లు పంపిణీ చేయాలని, సూపర్ సిక్స్ పథకాల అమలు చేయాలని సీపీఐ, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం బి.మఠం, డిప్యూటీ తహశీల్దార్, జాన్సన్కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సీపీఐ సీనియర్ నాయకులు నారాయణ, ఏఐవై ఎఫ్ జిల్లా అధ్యక్షులు పెద్దుళ్లపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల అమలుపై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని వ్యతిరేకించారు. కావున ఇల్లు కట్టుకొనుటకు ఐదు లక్షల రూపాయలు అదేవిధంగా సాగుభూమి ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చేజర్ల రవి యువకులు లోకేష్, సుజన్, సురేంద్ర పాల్గొన్నారు.

వెన్నుపోటు దినం పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-వీరబల్లి : జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రమంతా జూన్ 4వ తేదీ అనగా బుధవారం జరగబోయే వెన్నుపోటు దినం కార్యక్రమం పోస్టర్ను వీరబల్లి మండల కేంద్రం బస్టాండ్ ఆవరణంలో గల వైఎస్సార్ విగ్రహం వద్ద మండలం పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వీరబల్లి మాజీ ఎంపిపి గాలివీటి. విజయ భాస్కర్ రెడ్డి, మండలం ఎంపీపీ గాలివీటి. రాజేంద్రనాథ్ రెడ్డి, పంచాయతీ రాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాలివీటి.వీరనాగిరెడ్డి, రాజంపేటనియోజకవర్గ వైఎస్సీపీ నాయకులు గాలివీటి.మదన్ రెడ్డి, రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి గాలివీటి. వివేకానంద రెడ్డి,వీరబల్లి మండల పార్టీ కన్వీనర్ మణి రాజు మండల రైతు విభాగం అధ్యక్షులు శ్రీరాములు రెడ్డి, సర్పంచులు గోపీనాథ్ రెడ్డి,శివరాం, ఎంపీటీసీ లు సుబ్బరామరాజు, జిల్లా సోషల్ మీడియా ప్రెసిడెంట్ నరేష్ స్వామి, వీరబల్లి మండలం ప్రధానకార్యదర్శులు సీతారామరాజు, విశ్వనాధ రెడ్డి,కార్యదర్శులు వెంకటరామరాజు, మండల కార్యదర్శులు బీవీ రమణ, హసన్ బాషా, ఈసీ మెంబెర్స్ సురేంద్ర, మండల యూత్ ప్రెసిడెంట్ షాహీర్ బాషా, సోషల్ మీడియా రెడ్డెయ్య నాయుడు, మండల సోషల్ మీడియా కన్వీనర్ శివరామకృష్ణ, మండల స్టూడెంట్ వింగ్ ప్రెసిడెంట్ చక్రధర్ నాయుడు, మండల వాలంటీర్ వింగ్ ప్రెసిడెంట్ సాయి కుమార్ రాజు, వార్డు మెంబెర్ జెగిలి బాబు గౌడ్, వైసీపీ నాయకులు ముసల్ రాజు, రామకృష్ణా రెడ్డి,హరినాథ్ రెడ్డి,రామకృష్ణ, గౌసపీర్, షఫీ, రాచన్న, శివయ్య, యుగంధర్, శివ, గుణశేఖర్, మల్లేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

వెన్నుపోటు దినం' కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

వైసీపీ జిల్లా అధ్యక్షులు పి.రవీంద్రనాథరెడ్డి

విశాలాంధ్ర-చెన్నూరు : వైసీపీ అధ్యక్షులు వైఎస్, జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 4న తలపెట్టిన వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వైసీపీ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే - పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి కోరారు. సోమవారం ఆయన చెన్నూరులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అన్ని నియోజకవర్గ కేంద్రాలలో ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా కమలాపురంలో జరిగే నిరసన కార్యక్రమానికి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు కార్యకర్తలు అభిమానులు తరలిరావాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ ఎన్నికల సమయంలో 163 హామీలు ఇవ్వడం జరిగిందని అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క హామీని అమలుపరిచిన పాపాన పోలేదన్నారు. సూపర్ సిక్స్తో ప్రజలను మోసపూరిత మాటలతో వెన్నుపోటు పోవడం జరిగింది అన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచినప్పటికీ పాలన మరిచిన కూటమి ప్రభుత్వం వైసిపి నాయకులు కార్యకర్తలు లక్ష్యంగా అక్రమ కేసులు బనాయించడం తప్ప పాలనపై ఏమాత్రం దృష్టి సారించలేదన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం రెడ్ బుక్కు రాజ్యాంగాన్ని పక్కన పెట్టి ప్రజాపాలన పై దృష్టి సారించాలని ఆయన హితవు పలికారు. ప్రభుత్వవిధానాలకు వ్యతిరేకంగా తలపెట్టిన వెన్నుపోటు కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో వైసీపీ మండల కన్వీనర్ జివన్ భాస్కర్రెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్,మండల యూత్ ఉపాధ్యక్షుడు కార్తీక్ రెడ్డి, రమేష్ రెడ్డి,యువ నాయకులు పవన్ కుమార్ రెడ్డి (పండు), నీలం వెంకటసుబ్బారెడ్డి.తుమ్మల రవింద్రారెడ్డి. తుంగ చంద్రయాదవ్, దుంప నాగిరెడ్డి.టివిన్ చంద్రారెడ్డి, ద్వారకనాథ్ రెడ్డి, మహేష్ రెడ్డి, వారీష్, యమ్పిటిసి చంద్ర, బాబు తదితరులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ హామీలు అమలు చేయాలి

సిపిఐ నాయకులు డిమాండ్

విశాలాంధ్ర-మదనపల్లె: అర్హులైన పేదలందరికీ పట్టణాలలో 2 సెంట్లు,గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు చొప్పున ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని, ఇంటి నిర్మాణానికి 5 లక్షలు ఇవ్వాలని,"సూపర్ సిక్స్" హామీలు అమలు చేయాలని మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబ శివ, కృష్ణప్ప, నియోజవర్గ కార్యదర్శి కె మురళి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్నా ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలు చేయలేదన్నారు. పేదలకు ఇచ్చిన ఇంటి స్థలాల హామీని తుంగలో తొక్కుతున్నారని,సచివాలయాల పైన కూటమి నాయకుల పెత్తనం పెరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చంద్ర,నూరి,దేవా, తిరుమల, మస్తాన్,వాసు తదితరులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ పరీక్ష ఫలితాల్లో

శ్రీ సాయి కళాశాల విద్యార్థుల విజయకేతనం

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలోని శ్రీ సాయి పాలిటెక్నిక్ కళాశాల తృతీయ సంవత్సరం విద్యార్థులు తాజా ఎస్బిటెట్ పరీక్షా ఫలితాల్లో అద్భుతమైన ప్రతిభను కనబర్చారు. అత్యధిక ఉత్తీర్ణత సాధిస్తూ కళాశాలకు ఖ్యాతి తీసుకువచ్చారని శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం నుండి మేఘన 91శాతంతో మొదటి ర్యాంకు, నాగమణి 87శాతంతో రెండవ ర్యాంకు, సాజియా 86.54 శాతంతో మూడవ ర్యాంకు సాధించారని చెప్పారు. అలాగే ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం నుండి టి.గౌతమి 95 శాతంతో మొదటి ర్యాంకు, స్వరూప లహరి 93శాతంతో రెండవ ర్యాంకు, జి.గౌతమి 92శాతంతో మూడవ ర్యాంకు సాధించి తమ ప్రతిభను చాటారని తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.బాలాజీ, పాలిటెక్నిక్ ఇంచార్జ్ వి.ప్రతాపరావు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు హర్షపూర్వకంగా అభినందించారు.

పేదలందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలి: సిపిఐ

విశాలాంధ్ర రామాపురం : అర్హులైన పేదలందరికీ ఇంటి పట్టాలు ఇవ్వాలని, సూపర్ సిక్స్ హామీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని సోమవారం .భారతకమ్యూ నిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో రామాపురం తాసిల్దార్ కార్యాలయం.వద్ద ధర్నా నిర్వహించారు అనంతరం తాసిల్దార్ కి వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా సీపీఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఎన్నికల మేనిఫెస్టో లో గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, నగర ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇంటి పట్టాలు ఇస్తూ ఇంటి నిర్మాణానికి రూ. 4 లక్షలు ఇస్తామని చెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి సుమిత్ర సిపిఐ నాయకులు మహిళలు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండలంలోని మైసూరువారిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని శాంతినగర్ లో జిల్లా మినరల్ ఫండ్స్ 7 లక్షల రూపాయలతో వెయ్యి లీటర్ల కెపాసిటీతో నిర్మించిన వాటర్ ప్లాంట్ ను ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్,కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారాపానందరెడ్డి తనయులు ముక్కా సాయి వికాస్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగష్టు 2024 లో మైసూరువారిపల్లి గ్రామపంచాయితీ కేంద్రంలో జరిగిన గ్రామసభ లో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ శాంతినగర్ వాసులకు ఇచ్చిన మాట ప్రకారం శాంతినగర్ లో వాటర్ ప్లాంట్ ను నిర్మించి ప్రారంభించామన్నారు. వాటర్ ప్లాంట్ నిర్మాణంలో తాగునీరు సరఫరా విభాగం అధికారుల కృషి అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ సర్పంచ్ కారుమంచి సంయుక్త, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పగడాల పరలక్ష్మి, ఆర్డబ్ల్యుఎస్ డిఇఇ ఎం మహేశ్వర,ఎఇ కెవి రమేష్,కూటమి నాయకులు నరసింహారెడ్డి, అలం రమేష్,నాగోలు అమర్ నాథ్, ముత్యాల కిషోర్ కుమార్, ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

అగ్నిమాపక కేంద్రానికి భూమి పూజ

విశాలాంధ్ర-ముద్దనూరు: మండలంలోని చెన్నారెడ్డిపల్లె గ్రామంలో 2కోట్ల 30లక్షల విలువగల నూతన అగ్నిమాపక కేంద్రం కు భూమి పూజ టిడిపి ఇంచార్జ్ భూపేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి తోడ్పడుతుందని తెలిపారు. అగ్నిమాపక సిబ్బంది, రంగారెడ్డి, మురళి, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు డోర్ డెలివరీ

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: రేషన్ సరఫరా విధానంలో భారీ మార్పులు జరిగాయి. ఇకపై అన్ని రేషన్ సరుకులు రేషన్ షాపుల ద్వారానే పాత పద్ధతిలో ఆదివారం నుంచి పంపిణీ జరుగుతున్నది. మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మేనల్లుడు, టిడిపి యువ నాయకుడు మౌరా రెడ్డి ఆదివారం స్థానిక రైతు బజార్ వద్దనున్న 16వ నెంబర్ రేషన్ షాపును ప్రారంభించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం డీలర్ ఆరిపుల్లా హరినాథ వీధి, పాతరాయచోటి, బయారెడ్డి వీధి, సాయి హాల్ పలు వీధిలో ఉన్న లబ్ధిదారులైన వృద్ధులు, దివ్యాంగులకు నిత్యవసర సరుకుల ను డోర్ డెలివరీ చేశారు. ఈ సందర్భంగా 16వ రేషన్ షాప్ పరిధిలోని లబ్ధిదారులు మాట్లాడుతూ అప్పటికంటే ఇప్పుడే బాగుంది. రేషన్ కోసం ఎండలో బండి వద్ద నిలబడి పడిగాపులు కాయకుండా, తూకంలో తేడా లేకుండా ఖచ్చితమైన తూకంతో నిత్యవసర సరుకులు ఇంటి వద్దకే డీలర్ తెచ్చి ఇచ్చారంటూ లబ్ధిదారు డీలర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రధానోపాధ్యాయులుగా రామకృష్ణ బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర-సంబేపల్లె: సంబేపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా సుంకర రామకృష్ణ సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. లక్కిరెడ్డిపల్లె మండలం జాంద్రపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న రామకృష్ణ బదిలీపై ఇక్కడికి వచ్చారు. సంబేపల్లె మండలం పెద్ద జంగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా కూడా పనిచేశారు. అన్నమయ్య జిల్లా ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షులుగా సేవలను అందిస్తున్నారు. రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధి తన ప్రధాన లక్ష్యమని అన్నారు. సంబేపల్లె హై స్కూల్ అభివృద్ధికి విశేష కృషి చేసిన మడితాటి నరసింహారెడ్డి డైట్ కళాశాల సీనియర్ లెక్చరర్‌గా వెళ్లడం వలన ఆయన స్థానంలో బాధ్యతలు చేపట్టారు. ప్రధానోపాధ్యాయులుగా పదవీ బాధ్యతలు చేపట్టిన రామకృష్ణకు పాఠశాల సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రెడ్డయ్య రెడ్డి, చంద్రశేఖర్ శెట్టి ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాటి సగటు మానవుడి సాధారణ రవాణా వాహనం ఏదీ..?

- నేడు ప్రపంచ సైకిల్ దినోత్సవం

విశాలాంధ్ర-పులివెందుల: ఒకప్పటి సగటు మానవుడి సాధారణ రవాణా వాహనం ఏదీ అంటే సైకిల్ అని చెబుతారు. ఇంధన వాహనాలు అందుబాటులోకి వచ్చిన తర్వాత వాటి వినియోగం తక్కువైంది. పూర్వపు రోజుల్లో తోటల కాడికి దొడ్డ కాడికి, పొరుగు గ్రామాలకు వెళ్లాలంటే సైకిలు ఎక్కువగా ఉపయోగించే వారు. బస్సు సర్వీసులు లేని ఆ రోజుల్లో సైకిల్ పైనే ఇతర గ్రామాలకు వెళ్లేవారు. కొంతమంది సైకిల్‌పై విన్యాసాలు చేస్తూ జీవనం గడిపే వారు కూడా ఉండేవారు. ఇక సర్కస్‌లో సైకిల్ విన్యాసాలు అద్భుతంగా ఉంటాయి. ఒకప్పుడు పాఠశాలలకు దూరంగా ఉండే ప్రాంతాల విద్యార్థులు సైకిల్లే ఉపయోగించేవారు. అదే పనిగా వారి బిడ్డలకు సైకిల్లు తల్లిదండ్రులు కొనిస్తారు. అలాగే సుమారు పది సంవత్సరాలు వయసు వచ్చిన తర్వాత సైకిల్ నేర్చుకోవడం అలవాటు చేసుకుంటారు. కానీ నేటి పిల్లలు నడక నడవడం పూర్వవుగానే సైకిల్ నేర్చుకోవ దానికి ఇష్టపడతారు. ఒకప్పుడు మగవారికే అంకితమైన సైకిల్ నేడు మహిళలు కూడా సైకిల్‌పై వెళ్తున్నారు. ప్రభుత్వాలు కూడా విద్యార్థినీలకు సైకిళ్లను అందించారు. ఇలా సైకిల్‌కు ఎంతో ఘన చరిత్ర ఉంది. సైకిల్ అనేది సాధారణమైన రవాణా సాధనమని అంటారు. ఇది మనిషి శక్తిని ఉపయోగించి నడపబడే రెండు చక్రాల

వాహనం. దీన్ని 19వ శతాబ్దంలో ఐరోపాలో మొట్ట మొదటిసారి ఉపయోగించినట్లు తెలుస్తోంది. ప్రపంచంలో చైనా దేశంలో సైకిల్ ఎక్కువగా ఉపయోగిస్తున్నట్లు తెలుస్తోంది. జర్మనీకి చెందిన కార్ల్ వాన్ డ్రైన్ సైకిల్ను కనుగొన్నట్లు తెలుస్తోంది. 1817లో స్విఫ్ట్ వాకర్గా పేరు పెట్టారు. మొదట పెడల్స్ లేవు ఇనుప చట్రం కాకుండా చెక్కతో తయారు చేయబడింది. ఇనుప రిమ్ముకు లేదర్ టైర్లు అమర్చారు. ఆ తరువాత కొన్ని మార్పులతో అది సైకిల్గా రూపాంతరం చెందింది. పూర్వపు రోజుల్లో ఒక్కో గ్రామానికి 5 లేదా 8సైకిల్లు మాత్రమే ఉండేవి. కాలానుగుణంగా సైకిల్ స్థానంలో వివిధ రకాల బైకులు మార్కెట్లోకి వచ్చాయి. యాంత్రిక జీవనం అలవాటు చేసుకున్న తర్వాత ఇప్పుడు సైకిల్ స్థానంలో బైకులు విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. కాళ్లకు కళాశాల లకు కూడా చాలామంది విద్యార్థులు మోటారు సైకిల్ అనే ఉపయోగిస్తుండడం విశేషం. నేడు ప్రపంచ సైకిల్ దినోత్సవాన్ని ఐక్యరాజ్య సమితి ప్రతి ఏటా జూన్3వ తేదీన సైకిల్ దినోత్సవాన్ని జరుపుకోవాలని నిర్ణయించింది. సైకిల్ తొక్కడం వల్ల వ్యాయామం గురించి అవగాహన కల్పించడానికి ఈ దినోత్సవం జరుపుకుంటున్నారు.

ప్రయోజనాలు - ఇబ్బందులు

సైకిల్ తొక్కడం వల్ల ప్రయోజనాలు ఇబ్బందులు గురించి తెలుసుకుందాం.. సైకిల్ తొక్కడం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇది శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగు పరిచే వ్యాయామం కూడా. ఇది ఆరోగ్య సంబంధిత సమస్యలను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. కానీ.. సైకిల్ తొక్కడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నప్పటికీ, కొంతమందికి ఇది ప్రమాదకరం కూడా కావచ్చు. అవును, మీరు విన్నది నిజమే. కొంతమందికి, సైకిల్ తొక్కడం వల్ల ప్రయోజనం కంటే హాని కలిగించే అవకాశం ఉంది. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.

మూర్ఛరోగులకు.. ఎపిలెప్టిక్ దాడి ఎప్పుడైనా సంభవించవచ్చు. అటువంటి పరిస్థితిలో.. టూర్ సమయంలో బ్యాలెన్స్ కోల్పోవడం వల్ల పడిపోయి తీవ్రంగా గాయపడే ప్రమాదం ఉన్నందున సైక్లింగ్కు దూరంగా ఉండాలి. గుండె జబ్బులతో బాధపడేవారికి ఆకస్మిక శ్రమ హానికరం. దీని కారణంగా.. సైకిల్ తొక్కే ముందు వైద్యుడిని సంప్రదించడం అవసరం. హృదయ స్పందన రేటు, రక్తపోటును దృష్టిలో ఉంచుకున్న తర్వాత మాత్రమే సైక్లింగ్ ప్రారంభించాలి. ఆస్తమా రోగులకు సైక్లింగ్ ఆస్తమా రోగులకు సమస్యలను కలిగిస్తుంది. ఇది శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, ఛాతీ బిగుతు వంటి సమస్యలను పెంచుతుంది. గర్భం దాల్చిన మొదటి నెలల్లో సైకిల్ తొక్కడం మంచిది.. కాని తర్వాతి నెలల్లో జాగ్రత్తగా ఉండండి. సంతులనం కోల్పోయే ప్రమాదం ఉంది. వైద్యుల సలహా మేరకు మాత్రమే సైకిల్ నడపండి. కరోనా తర్వాత ప్రజలు తమ ఆరోగ్యంపై మరింత శ్రద్ధ పెంచుకున్నారు. తమ బిజీ బిజీ జీవితంలో కూడా ప్రజలు రన్నింగ్, జిమ్ లో వ్యాయామం చేయడం ద్వారా తమను తాము ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. అయితే ఫిట్గా ఉండేందుకు సైక్లింగ్ ఒక గొప్ప ఎంపిక. పై సమస్యలు ఉన్నవారు తప్ప మిగతా వారు సైక్లింగ్ చేయడం వల్ల ఎలాంటి ప్రమాదం ఉండదు.

జన్మదిన వేడుకల్ని సమాజసేవ మార్గంలో జరుపుకోవాలి

- జేబీవీఎస్ ది ప్రిజర్వేర్ సేవ సమితి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: జేబీవీఎస్ ది ప్రిజర్వేర్ సేవ సమితి ఆధ్వర్యంలో అఖిల పుట్టినరోజు సందర్భంగా తన సోదరుడు అరవింద్ చేతుల మీదుగా కడపలో పలు సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా చౌడేశ్వరమ్మ వృద్ధాశ్రమంలో సర్కుల పంపిణీ, నిరాశ్రయులకు అన్నదానం, వన్యప్రాణులకు ఆహారం పెట్టడం, మొక్కలు నాటే కార్యక్రమం, ప్రకాష్ నగర్‌లోని జెఎస్ఓఎస్ ఆర్గనైజేషన్లోని పిల్లలకి పుస్తకాలు, క్రీడా పరికరాలు ఇవ్వడంతోపాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంస్థ వ్యవస్థాపకుడు అశోక్ మాట్లాడుతూ పుట్టినరోజును ఆనందంగా గడపడం అందరికీ ఇష్టం, కానీ ఆ ఆనందాన్ని ఇతరులతో పంచుకోవడం ద్వారా మన జీవితానికి నిజమైన అర్థం వస్తుందని సేవే శ్రేష్ఠం అన్న భావనను మన సంస్కృతి చాటి చెబుతోందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా అఖిల సోదరుడు అరవింద్ మాట్లాడుతూ పుట్టినరోజుని విలాసాలకు లోబడి జరుపుకోవచ్చని కానీ అలా జరుపుకోవడం వల్ల మనకు మధురమైన జ్ఞాపకాలు మిగలవని ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం వల్ల సమాజానికి ఎంతో మేలు చేసిన వారమవుతామని అన్నారు. ఈ కార్యక్రమం రంజిత్, రయాన్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

క్షయవ్యాధి రహిత జిల్లాగా రూపొందించడమే లక్ష్యం

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లాను క్షయ వ్యాధి రహితంగా రూపొందించడమే లక్ష్యంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో టిబి ముక్త్ భారత్ అభియాన్ ప్రోగ్రామ్ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలందరూ క్షయవ్యాధి పట్ల శ్రద్ధ వహించాలన్నారు. జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా టిబి ముక్తభారత్ అభియాన్ ప్రోగ్రామ్‌ను మన జిల్లాలో నేటి నుండి ప్రారంభించబడుతుందని చెప్పారు. 2027 సంవత్సరం నాటికి భారతదేశంలో క్షయ వ్యాధిని నిర్మూలించడం లక్ష్యంగా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నట్లు చెప్పారు. టిబి వ్యాధిగ్రస్తులకు ఆరు నుండి ఎనిమిది నెలలు పాటు పోషకాహారం అందించడానికి నిక్షయ మిత్రలు వారిని దత్తత తీసుకొని వారికి పోషకాహారం కోసం నెలకు 500 నుండి 700రూపాయలు వరకు అలా ఆరు నెలలకు 3000 నుండి 4200రూపాయలు వరకు ఒక్కొక్క టిబి వ్యాధిగ్రస్తులకు

ఆర్థిక సహాయం అందించేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కలెక్టర్ పేర్కొన్నారు. కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్లు ఒక్కొక్కరు ముగ్గురు క్షయ వ్యాధిగ్రస్తులను దత్తత తీసుకొని వారి పోషకాహారం కొరకు తమ సొంత నిధులు రూ.పదివేలు అందించడం జరిగింది. అలాగే డిఆర్ఓ మధుసూదన్ రావు, ఆర్డీఓ శ్రీనివాసులు ఒక్కొక్కరు ఇద్దరి చొప్పున దత్తత తీసుకుని రూ. 5వేల రూపాయలు అందించారు. అనంతరం క్షయ వ్యాధి నిర్మూలనపై అవగాహన నిమిత్తం రూపొందించిన ప్రచార పోస్టర్లను జేసి, డిఆర్ఓ, ఆర్డీఓ, వైద్య శాఖ అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వైద్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలుకై సిపిఐ ధర్నా

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: గత ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలుకై సిపిఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపు మేరకు సిపిఐ మండల కార్యదర్శి డి రాజశేఖర్ అధ్యక్షతన సోమవారం ఉదయం తహశీల్దార్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ అన్నమయ్య జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు పరిపాలన చేపట్టి దాదాపు సంవత్సరం కావస్తున్నా ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలకు పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు చొప్పున ఇంటి స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వ యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు. ఇళ్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తక్షణం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. పథకాలు అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ధర్నా అనంతరం తహశీల్దార్ ఎస్ మహబూబ్ చాంద్ కు వినతిపత్రం అందజేసి ధర్నా కార్యక్రమాన్ని విరమించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు తుమ్మల రాధాకృష్ణ, నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య, బికెఎంయు ఎం జయరామయ్య, సిపిఐ సీనియర్ నాయకులు ఎన్ యానాది, తేజ, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.